నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 3 | డిసెంబర్ | 2024 | పేజీలు : 19

## వరంగల్ సిపిని ఆహ్వానించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భక్తమండలి



2 లో



# కురిసిన వర్షం
# ఆగమైన అన్నదాత

పరకాల వ్యవసాయ మార్కెట్లో తడిసిన ధాన్యం

7 లో





## వైద్య రంగానికి
# ప్రభుత్వం పెద్దపీట

నర్సింగ్ కళాశాల నిర్మాణానికి రూ.26 కోట్లు మంజూరు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

వర్చువల్ విధానంలోవైద్య కళాశాలలను ప్రారంభించినరాష్ట్ర ముఖ్యమంత్రి

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 02 మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగా భూపాలపల్లి లో నర్సింగ్ కళాశాల కోసం రూ.26 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. వైద్య కళాశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి సోమవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన

మిగతా 2లో..

---

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్దే

# ప్రధాన లక్ష్యం

ముఖ్యమంత్రిని కలిసిన

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి



2 లో



7 లో

కాటారం సాంఘిక సంక్షేమ బాలికల ఎస్సీ హస్టల్లో

## నైట్ వాచ్‌మెన్ అర్ధరాత్రి వింత ప్రవర్తన

భయాందోళనలకు గురవుతున్న విద్యార్థులు

అర్ధరాత్రి సంఘటనతో


ఏడవ తరగతి విద్యార్థి సీరియస్

వంద పడకల ఆసుపత్రికి తరలింపు

## సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని
# ఎస్ఐ బలవన్మరణం

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు





2 లో

# వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ 135 సర్వే నంబర్ లో 5 ఎకరాల సువిశాల స్థలంలో నర్సింగ్ కళాశాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. సంవత్సరకాలంలో పనులు పూర్తి చేసి భవనాన్ని పూర్తిస్థాయిలో అందిస్తామని తెలిపారు .మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ బస్సు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైద్య కళాశాల భవన నిర్మాణానికి కాంట్రాక్టర్ కు రెండు కోట్లు ఇప్పించామని మిగిలిన నిధులు త్వరలోనే మంజూరు చేయించి పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన గదులు, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని తెలిపారు. 150 కోట్లతో నిర్మిత అవుతున్న వైద్య కళాశాల భవనాన్ని పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు 18 నెలల్లో కళాశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అందుబాటులో తీసుకొస్తామని





తెలిపారు. భూపాలపల్లిలో ఎలాంటి లోపం లోటు లేకుండా తల్లిదండ్రుల కంటే మిన్నగా సౌకర్యాలు కల్పిస్తామని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చదువుకొని భవిష్యత్తులో మన జిల్లా, రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు అందించాలని విద్యార్థులకు సూచించారు. వైద్య శాఖలో ఖాళీలు భర్తీ చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాలలో 45 మంది అభ్యర్థులకు అడ్మిషన్లు కల్పించినట్లు తెలిపారు. మొత్తం 60 సీట్లు కేటాయించగా 45 మంది విద్యార్థులు ఇప్పటికే జాయిన్ అయ్యారని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, నూతనంగా కోర్సులో చేరిన నర్సింగ్ విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ క్లినిక్ ను శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ప్రతి మంగళవారం థర్డ్ జెండర్స్ కు ఈ క్లినిక్ లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్ ప్రసాద్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, జిల్లా ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కోడూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 02 ,మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు.అక్క బాగున్నావా ఆంటూ ఝాన్సీ రెడ్డి ని అప్యాయంగా సీఎం రేవంత్ రెడ్డి పలకరించారు. ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ని పలకరిస్తూ యంగ్ లీడర్ అంటూ సంబోధిస్తూ పాలకుర్తి ఐలమ్మ అని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి లు నియోజకవర్గ అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం చేయూతను అందించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు రైతుల రుణ మాఫీ, కెనాల్ కాలువలు, రోడ్లు మరమత్తులు, నియోజకవర్గ మార్కెట్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి విజ్ఞప్తి మేరకు కావాల్సిన నిధులు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరు చేయడమే కాకుండా అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.



# వరంగల్ సిపిని ఆహ్వానించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భక్తమండలి



వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 11న జరిగే మహా పడిపూజ కార్యక్రమంకు వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝాను శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భక్త సేవాశ్రమం వ్యవస్థాపకులు బ్రహ్మ శ్రీ టీఆర్ బాలసుబ్రమణ్య శర్మ నిర్వాహకులు శ్రీ గణపతి శర్మ, నరేందర్ గురు స్వామి ఆధ్వర్యంలో ఆహ్వానించారు. అనంతరం అయ్యప్ప స్వామి శేషవస్త్ర ప్రసాదమునుపోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐ.పి.ఎస్ ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా పడిపూజకు తప్పకుండా వచ్చి అయ్యప్ప స్వామివారిని దర్శించుకుంటానని సిపి తెలిపినట్లు అన్నారు.

# సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఎస్ఐ బలవన్మరణం

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎస్పీ, జిల్లా పోలీస్ అధికారులు



ములుగు/వాజేడు సూర్యప్రతినిధి, డిసెంబర్ 2 (మేజర్ న్యూస్): సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఎస్ఐ బలవన్మ రణం చెందిన సంఘటన ములుగు జిల్లాలో సోమ వారం చోటుచేసుకుంది. ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్న రుద్రారపు హరీష్ (35) తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రేగొండ మండలం సుల్తాన్పూర్ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన రుద్రారపు రామన్న మల్లికాంబ దంపతులకు సురేష్ చివరి సంతానం. సురేష్ సోదరుడు సైతం ఎస్ఐ గాని ఇతర శాఖలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. 22 అక్టోబర్ 2024 న పేరూరు ఎస్సైగా మొదటిసారి బాధ్యతలు చేపట్టిన హరీష్ సంవత్సరం తర్వాత వీఆ్ప పై ములుగు బదిలీ అయ్యారు. తర్వాత 2024 జూన్ 17న వాజేడు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ స్థానికులను సమన్వయపరచుకుంటూ మండలంలో నిజాయితీగల వ్యక్తిగా హరీష్ మంచి పేరు సంపాదించుకున్నాడు. ఈ క్రమంలో ములకట్ట సమీపంలోని ఫెరిడీయో రిసార్ట్ లో ఆదివారం సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో రిసార్ట్ కు చేరుకొని రూమ్ తీసుకున్న ఎస్ఐ హరీష్ రివాల్వర్ తో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే హరీష్ వివాహం పెద్దలు కుదిర్చిన యువతితో ఖాయం కాగా ఈ నెల 6న ఎంగేజ్మెంట్ కార్యక్రమం పెట్టుకున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో హరీష్ ఆత్మహత్య చేసుకోవడం వెనుక ప్రేమ వ్యవహారమే కారణమై ఉంటుందా లేక మరే ఇతర కుటుంబ సమస్యలు కారణమా, ఉన్నతాధికారుల ఒత్తిడి కారణమా తెలియాల్సి ఉందని స్థానికులు తెలుపుతున్నారు. హరీష్ ఆత్మహత్య చేసుకున్న సమయంలో అతని గదిలో మరో యువతి ఉండటం, ఎస్ఐ మెడకు చున్ని చుట్టుకుని ఉండటం పలు అనుమానాలకు, సందేహాలకు తావిస్తుంది. కాగా సంఘటన స్థలాన్ని సోమవారం జిల్లా ఎస్పీ శబరిష్ సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హరీష్ కు వాజేడు లో పనిచేయటం ఎంతో ఇష్టమని అయితే ఉన్నతాధికారుల ఒత్తిడితో బలవన్మరణం జరిగిందనే విషయాన్ని ఎస్పీ ఖండించారు. ప్రాథమిక విచారణ చేపట్టామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఈ సందర్భంగా ఎస్పీ విలేకరులకు తెలిపారు. కాగా హరీష్ మృద్దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె. వీరబ్రహ్మాచారి, సంబధిత అధికారులతో కలిసి సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా వాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేదా వారికి కావలసిన సమాచారం అందించాలని కోరారు.ఈ సోమవారం వివిధ సమస్యలపై (104) దరఖాస్తు చేశారు అందులో నెల్లికుదురు మండలం, రాజుల కొత్తపల్లి గ్రామం కు చెందిన బొల్లంపల్లి వెంకన్న, తన భూమి వేరే వ్యక్తి పేరుపై పడిందనీ తన పేరు మీదికి మార్చవలసిందిగా దరఖాస్తు చేశారు. నరసింహాలపేట మండలం, బోడక తండా వాసులు తమకు అంగన్వాడి టీచర్ ను నియమించవలసిందిగా దరఖాస్తు చేశారు.పెద్ద వంగర మండలం, వడ్డే కొత్తపల్లి కి చెందిన లావుడ్యా మోహన్ బాబు, ధరణి పోర్టల్ లో భూమి రిజిస్ట్రేషన్ కోసం పెట్టిన దరఖాస్తును రద్దు రద్దు చేయాలని



దరఖాస్తు చేశారు.గూడూరు మండలం, గోపాలపురం కు చెందిన గుండ దుర్గమ్మ, పెన్షన్ మంజూరు కోసం దరఖాస్తు చేశారు. మరిపెడ మండలం, చిల్లంచర్ల గ్రామానికి చెందిన తన భూమి తప్పుగా నమోదు అయిందని సరి చేయాలని దరఖాస్తు చేశారు. మహబూ బాబాద్ మండలం గుమ్ముడురు కు రైతు చిట్యాల పద్మ, తన భూమిలో నుండి అనుమతి లేకుండా రోడ్డు వేస్తున్నారని నిలిపివేయవలసిందిగా దరఖాస్తు చేశారన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డీఈవో ఏ.రవీందర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా నాయక్, డిహెచ్ఓ మరియన్న, డీడీ గ్రౌండ్ వాటర్ సురేష్, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏడి మైనింగ్ వెంకటరమణ, డిఎఫ్ఓ అన్న వీరన్న, ఎక్సైజ్ సూపర్డెంట్ కిరణ్, సిడిపిఓ శిరీష, కలెక్టరేట్ సూపర్డెంట్లు మదన్ గోపాల్, భద్రకాళి, బాలకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 2 (మేజర్ న్యూస్): ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి., ఆర్డీఓ వెంకటేష్ తో కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ శాఖ – 19, పెన్షన్లు 1, ఇందిరమ్మ ఇండ్లు – 5 ఉద్యోగ ఉపాధి కొరకు 6 ఇతర శాఖలకు సంబంధించినవి 23మొత్తం 54 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులకు సమావేశ మందిరంలోనే అందించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవ్ రాజ్, సి పి ఓ ప్రకాష్, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఈ ఈ పంచాయితి రాజ్ అజయ్ కుమార్, డిఎఓ తేజోవతి, డిడబ్లుఓ ఇంచార్జీ శిరీష, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ టౌన్, డిసెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. మొత్తం 66 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర ,సిఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, హెచ్ఓ రమేష్, బయాలజిస్ట్ మాధవ రెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం ,ఇన్చార్జి సిపి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు కృష్ణారెడ్డి, ప్రసన్న రాణి ,ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు ప్రధానం



తరిగొప్పుల డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజా పాలన విజయోత్సవంలో ఆదివారం రోజున పునరుత్పాదిక శక్తివనరులు అనే అంశం పైన విద్యార్థులకు వ్యాసరచ పోటీలు నిర్వహించారు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కు చెందిన పదవ తరగతి చదువుతున్న ఆలేటి అఖిల్ తేజ ప్రథమ స్థానంలో జేఎల్ స్కూల్ ఆఫ్ ఎక్స్ ఎల్ ఎస్ కు చెందిన 9వ తరగతి విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలువగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 9వ తరగతి చదువుతున్న ముల వర్షిత విద్యార్థిని తృతీయ స్థానంలోని నిలిచారు వీరికి తరిగొప్పుల మండల విద్యాధికారి నెల్లుట్ల జానకి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ రవీందర్ ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి సోమవారం రోజున విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండి భాగ్యలక్ష్మి ఉపాధ్యాయులు శోభారాణి వసంత భాస్కర్ విజయ జోసెఫ్ చిరంజీవిలు పద్మ అమర్నాథ్ శ్రీనివాస్ సుల్తానా కవిత సుమలత రవి సంధ్య మహాలక్ష్మి అనూష తదితరులు పాల్గొన్నారు.

# మండల ఫోటోగ్రాఫర్ల సంఘం ఎన్నిక

### అధ్యక్ష, కార్యదర్శులుగా జంబుల రఘు, రాజేందర్ నాయక్



రేగొండ, డిసెంబర్ 0 2(మేజర్ న్యూస్ సూర్య) : రేగొండ మండల ఫోటో గ్రాఫర్ల సంఘం నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా నియమిం చుకున్నారు. అధ్యక్షు లుగా దుంపిల్లపల్లి గ్రా మానికి చెందిన జంబుల రఘు, ప్రధాన కార్యద ర్శిగా రాజేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా నియ మించారు. ఉపాధ్యక్షులుగా జోరు సుదర్శన్, ఎల్దండి రాకేష్, కోశాధికారిగా బండి కమలాకర్, సహాయ కార్యదర్శిగా సింగరి కిరణ్, గౌరవ అధ్యక్షులుగా రొంటాల శంకర్, సభ్యులుగా చుక్కా ప్రశాంత్, శ్రీరాముల రాజేందర్, చుట్టాకుల సుమన్, గడ్డే శివాజీ లను నియమించారు. నూతనంగా ఏర్పాటైన మండల కమిటీకి పలువురు ఫోటోగ్రాఫర్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జంబుల రఘు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## 2 కే రన్ లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్:ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా నేడు ఉదయం జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుండి డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించనున్న 2 కే రన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు, యువతీ, యువకులు ప్రతి ఒక్కరు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. నేడు నిర్వహించే 2 కే రన్ నిర్వహణపై సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 3వ తేదీన 2కే రన్ నిర్వహించాల్సి ఉన్నదని తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రతి ఒక్కరు డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానికి చేరుకోవాలని, అక్కడి నుండి ప్రధాన రహదారిలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు 2 కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## కార్మికులు రాక కౌన్సిలరే

### సిబ్బంది స్పందన లేదనట

### ఫోన్ చేసిన రావటం లేదట

### తెల్ల చొక్కా తో మురికి కాలువలోకి

### ఎట్టకేలకు మురికిని తొలగించారు



నర్సంపేట, డిసెంబర్ 2,సూర్య మేజర్ న్యూస్: పట్టణ పురపాలక సంఘం పరిధిలో మురికి కాలువలను తదితర చెత్తను తరలించడంలో మున్సిపల్ కార్మికులు స్పందించటం లేదని పట్టణ పురపాలక కౌన్సిలర్ ఎలకంటి విజయ్ స్వయంగా మురికి కాలువలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎంత చెప్పిన వినటం లేదని అందుకే తానే స్వయంగా ఈ పని చేసినట్లు తెలిపారు.ఈ విషయమై శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజును వివరణ కోరగా అదేం లేదని కొట్టి పారేశారు.

# ఉచిత కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధించడం అభినందనీయం




### ఉద్యోగాలు సాధించిన వారికి ప్రశంస పత్రాన్ని ఇచ్చి సన్మానించిన కలెక్టర్

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రంలో ఉచిత కోచింగ్ తీసుకొని ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అని కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్ర చైర్మన్, కలెక్టర్ పి ప్రావీణ్య ఉద్యోగాలు సాధించిన ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ, వికలాంగు లను ప్రశంస పత్రాన్ని ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రావిణ్య మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, నిరుద్యోగుల ఉచిత కోచింగ సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశలో వీరు ముందున్నారని షెడ్యూల్ కులాల అధ్యయన కేంద్రం ఎంతోమంది పేద నిరుద్యోగులకు ఉన్నత ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత కోచింగ్ ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగ అవకాశాలు సాధించే దిశలో చదవాలని కోచింగ్ తీసుకున్న ప్రతి విద్యార్థి ఉద్యోగం సాధించే దిశలో వెళ్లాలని ఆత్మవిశ్వాసంతో నిరంతరం చదివి వివిధ రంగా లలో ఉద్యోగాల్లో విజయపథంలో ముందు ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఉచిత కోచింగ్ను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వికలాంగుల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాల కోసం నిరంతరం కష్టపడాలన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హనుమకొండ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎ శ్రీలత , ఉమ్మడి వరంగల్ జిల్లా షెడ్యూల్ కులాల అధ్యయన



కేంద్రం సంచాలకులు డాక్టర్ కె జగన్ మోహన్, హనుమకొండ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి కె కృష్ణ, ఉద్యోగాలు సాధించిన రాజేందర్,రమేష్, పి సునీల్, పి సంధ్య ,రాకేష్ ,రాజశేఖర్, ఎం మౌనిక, బి కిరణ్ ,సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

### జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజావాణి కార్యక్రమంలో వినతులను అందించగా జిల్లా ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట రెడ్డి ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 129 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిఆర్డీఓ ఎం.శ్రీనివాస్, పరకాల ఆర్డీఓ నారాయణ, సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్య, వైద్యానికి తొలి ప్రాధాన్యత

### సీఎం రేవంత్ రెడ్డి

### వర్చువల్ విధానం ద్వారా నర్సింగ్ కళాశాల, మైత్రి క్లినిక్ లను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి





జనగామ అర్బన్, డిసెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య: అధికారంలోకి వచ్చాక విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కానున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కొత్త నర్సింగ్ కళాశాలలను, 32 మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను వర్చువల్ విధానంలో బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని చంపక్ హిల్స్ పరిధిలో గల వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి రూ. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల మంజూరు అయిందని తెలిపారు. తాత్కాలికంగా ధర్మకంచలోని ఎస్సీ వసతి గృహంలోని మొదటి అంతస్తులో తరగతులను సిద్ధం చేసినట్లు తెలిపారు. మూడు దఫాలుగా జరిగిన ప్రవేశాల ప్రక్రియలో మొత్తం 59 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారన్నారు. కార్యక్రమం ద్వారా జిల్లాకు మూడు అంబులెన్స్ లను కేటాయించినట్లు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ వర్చువల్ గా ప్రారంభం అయిన శుభ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ కేక్ ను కట్ చేసారు .కార్యక్రమంలో ఇంఛార్జి డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ గోపాల్ రావు, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



---

## భద్రాద్రి రాముని కళ్యాణానికి

# దాన్యం సేకరణ ప్రారంభం





### 8 ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీ

గణపురం రూరల్, డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: భద్రాద్రి రామయ్య కళ్యాణ తలంబ్రాల కోసం సోమవారం నుండి ధాన్యం సేకరణ ప్రారంభించారు. ప్రతి ఏడాది భద్రాచలంలో కనుల పండుగ గా నిర్వహించే సీతారాముల కళ్యాణం లో వినియోగించే కోటి గోటి తలంబ్రాల కొసం పూర్తి సేంద్రియ విధానంలో శ్రీరామదాసు భక్త మండలి రామదాసు తిరుపతమ్మ- తిరుపతి లు వారి సొంత క్షేత్రంలో భక్తిశ్రద్ధలతో పండించిన వరి పంట కోతదశకు రావడంతో శ్రీరామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో భక్తులతో పరికోతలు పూర్తిచేసి ధాన్యం సేకరిస్తారు.ఈ ధాన్యాన్ని భద్రాచలం పంపించి వేదమూర్తులైన బ్రాహ్మణులచే పూజలు నిర్వహించి గోటితో ఒలవడానికి పంపించడం జరుగుతుందని గత ఎనిమిది ఏండ్లుగా ఈ కార్యక్రమం జరిపించే భాగ్యం ఆ సీతారాముల కరుణాకటాక్షాలతో రావడం పూర్వజన్మ సుకృతమని రామదాసు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి హనుమంతరావు తిరుమలేష్ తిరుపతిరావు శ్రీపతి శ్రీనివాస్ పున్నం చందర్ అంకిరెడ్డి రవి వెంకన్న గోపి కొమ్మిడి రజిత తోకలభారత బోళ్ల రమాదేవి కొత్త పద్మ బుద్దె సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## పెంబర్తి గ్రామంలో ఇల్లు దగ్ధం

### సందర్శించిన అధికారులు నాయకులు

హసన్పర్తి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య):హసన్పర్తి మండలం, పెంబర్తి గ్రామంలో సూర గంగాధర్ కుటుంబానికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో డబ్బులతో సహా ఇంటి సామాగ్రి పూర్తిగా కాలి బూడిద కావడం జరిగింది. ఇట్టి సంఘటనను తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు, నాయకులు సోమవారం సందర్శించి సంఘటనకు దారి తీసిన వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగువిధంగా ఆదుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక హసన్పర్తి ఎస్సై మిన్నలపురం సిద్దయ్య, ఆర్ఐ ఎండి పజీల్, నాయకులు చాతల్ల వేణుగోపాల్, తాళ్ల పెల్లి కుమారస్వామి, జోరిక పూల, కార్యదర్శి, హేమలత, కారోబార్ సదానందం తదితరులు ఉన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపికైన విద్యార్థిని



చిట్యాల, డిసెంబర్ 2 మేజర్ న్యూస్: మంండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని కీసర కీర్తి, జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం పాఠశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ మేకల రమేష్ అభినందించారు. ఆదివారం నిర్వహించిన మండల స్థాయి పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీల లో ద్వితీయ బహుమతి పొందిన విషయం విధితమే. జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపికైన కీసర కీర్తి, టెన్త్ క్లాస్, విద్యార్థినిని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నీలం రవీందర్, వాసాల వెంకటేశ్వర్లు, వాణి, జోత్స్న సమీరా, ఆయేషా, రాజు, శివ, ఎండి, వేల్పుల భాస్కర్, పుట్ట రాజు, శ్రీలత, సాగర్, రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్, ప్రసన్న, ఆరెపల్లి రాము పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జఫర్ గడ్, డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కూనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2009-10 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వారు ప్రస్తుత జీవన స్థితిగతులు పంచుకుని, రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు సన్మానించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.అశోక్, ఇల్లందుల సురేందర్ బాబు, వై. పరశురాం , జి. సుమన్, శంకర్, లావణ్య, రజిత, సంధ్యారాణి, సుష్మా తదితరులు పాల్గొన్నారు.



## వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులు సత్వర పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికా రులను ఆదేశించారు. సోమవా రం ఐడిఓసి కార్యాలయంలో ప్రజావాణి దరఖాస్తులు పరి ష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదే శించారు. సోమవారం ఐడిఓ సి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 35 మంది దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులకు సహకరించవద్దు

### టేకుమట్లలో పోలీసుల ముమ్మర తనిఖీలు

### టేకుమట్ల ఎస్ఐ గోగి కారి ప్రసాద్

టేకుమట్ల డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య : అసాంఘిక అపరిచిత శక్తులకు ఎవరు సహకరించవద్దని టేకుమట్ల ఎస్ ఐ గోగికారి ప్రసాద్ అన్నారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో విస్తృత వాహన తనిఖీలు చేశారు. అనంతరం ఎస్ఐ గోగికారి ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ నుండి 8వ తేదీ వరకు పీపుల్స్ లిబరేషన్ గొరిల్లా ఆర్మీ వారోత్సవాలు ఉన్నందున గ్రామాలలో అపరిచిత వ్యక్తులు సంచరించినట్లయితే వారికి సహకరించరాదని, అట్టి వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు అందించాలని,సమాచారం ఇచ్చిన





వ్యక్తులవివరాలు గోప్యంగా ఉంచబడతాయని, ప్రజలు ఎవరికి భయపడకుండా నిర్భయంగా సమాచారం అందించాలని గోగికారి ప్రసాద్ అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే మావోయిస్టులకు గ్రామీణ ప్రాంత ప్రజలు సహకరించినట్లయితే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని,గ్రామీణ ప్రాంతాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసు శాఖకు సహకరిస్తూ ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కవచంగా ఉండాలని ఆయన అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత మావోయిస్టు లకు సహకరిస్తే చట్టం పరిధిలో శిక్షలు తప్పవని ఎస్ ఐ గోగికారి ప్రసాద్ హెచ్చరించారు.ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు,కానిస్టేబుల్ వెంకటేష్, టి ఎస్ ఎస్ పి కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# కోటగుళ్లలో భూపాలపల్లి ఐబి ఈఈ పూజలు

గణపురం రూరల్, డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో భూపాలపల్లి ఐబి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు





నిర్వహించారు. భూపాలపల్లి డి ఈ ఈగాపనిచేస్తున్న ఆయన సోమవారం ఈఈగా అడిషనల్ ఫుల్ చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ



అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో భోజనం అందించాలి

### తెలంగాణ విద్యాకమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు

### జిల్లాలో పలు పాఠశాలలు, హాస్టళ్ల సందర్శన

ములుగు/ వెంకటాపూర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్ సూర్య) : సంక్షేమ హాస్టళ్లు, పోషకాలతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలంగాణ విద్యాకమిషన్ సభ్యుడు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్ రావు సూచించారు. సోమవారం ములుగు జిల్లాలోని వెంకటాపూర్‌లోగల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూర్బాగాంధీ విద్యాలయం, ములుగు మండలం బండారుపల్లి తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) లను సందర్శించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రకటించిన మెనూ ఆధారంగా విద్యార్థులకు భోజనం అందించాలని, కూరగాయలు, కిరాణా సరుకులు, వంటనూనె, పండ్లు, మిగతా భోజన సామాగ్రి అందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కోరారు. వంట గది, డైనింగ్ హాల్స్ పరిశుభ్రత పాటించాలని కోరారు. అదేవిధంగా పాఠశాల, భోజనగది పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, డీసీఈబీ కార్యదర్శి సూర్యనారాయణ, ఐటీడీఏ డీడీ పోచం, ఏసీఎంవో రవీందర్




తదితరులు పాల్గొన్నారు. అనంతరం ములుగు కలెక్టరేట్ లో తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పిఎల్.విశ్వేశ్వర్ రావు కు కలెక్టర్ దివాకర టీఎస్ పూల మొక్కను అందజేశారు. పాఠశాలలు మరియు హాస్టలను సందర్శించిన అనంతరం గమనించిన విషయాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ములుగు జిల్లాలో గురుకులాలు, హాస్టల్లలో పాటిస్తున్న జాగ్రత్తలు, ప్రత్యేక తనిఖీలను, సందర్శన తీరును, స్పెషల్ ఆఫీసర్లను నియమించిన వివరాలను కలెక్టర్ తెలియజేశారు.

# కాటారం సాంఘిక సంక్షేమ బాలికల ఎస్సీ హాస్టల్లో నైట్ వాచ్‌మెన్ అర్ధరాత్రి వింత ప్రవర్తన

### భయాందోళనలకు గురవుతున్న విద్యార్థులు

### అర్ధరాత్రి సంఘటనతో ఏడవ తరగతి విద్యార్థి సీరియస్

### వంద పడకల ఆసుపత్రికి తరలింపు

కాటారం ,డిసెంబర్ 02 , మేజర్ సూర్య న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో వింత సంఘటన చోటు చేసుకుంది. ఈ వసతి గృహం లో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ ప్రతిరోజు అర్ధరాత్రి వింతగా ప్రవర్తించడంతో ఏడవ తరగతి చదివే మారుపాక వైష్ణవిక భయాందోళనకు గురై ప్రాణప్పయస్థితికి చేరుకొంది. సదరు నైట్ వాచ్మెన్ అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో విద్యార్థుల తలుపు తట్టి పూనకంలో వింత వింతగా విద్యార్థులు భయపడే విధంగా బండారు, మేకపోతులను తీసుకురండి మాట్లాడుతుండడంతో విద్యార్థులు భయం భయంగా రోజులు గడుపుతున్నారని సమాచారం. వాచ్మెన్ చేష్టలకు విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక రాత్రి సమయంలో హాస్టల్ అంటేనే జంకుతున్నారు. వసతి గృహ వార్డెన్ అందు బాటులో లేకపోవడంతో విద్యార్థులు ఎవరితో చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. మహాముత్తారం మండలం పాత రేగుల గూడెం



గ్రామానికి చెందిన మారుపాక వైష్ణవిక సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ఉంటూ ఏడవ తరగతి చదువుతుంది. ఆదివారం రాత్రి వాచ్మెన్ ఇలాగే ప్రవర్తించడంతో భయాందోళనకు గురైంది.కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు కుటుంబ సభ్యులు వచ్చి ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు అమ్మాయి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, రాజ్ కుమార్ వంద పడకల హాస్పిటల్ చేరుకొని విద్యార్థిని పరామర్శించారు. హాస్టల్లో జరుగుతున్న విషయం గురించి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులోని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు సంక్షేమ హాస్టల్ లపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఈ సందర్భంగా కోరారు.



## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



దామెర సూర్య(మేజర్ న్యూస్): మండలంలోని ఒగ్లాపూర్ గ్రామ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రెడ్డి సంఘం సీనియర్ సభ్యుడు మన్నెంరాంరెడ్డి గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూఒగ్లాపూర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పలకల శ్రీనివాస్ రెడ్డి,పలకల సాంబశివరెడ్డి,మన్నెం ఇంద్రారెడ్డి ,మన్నెం వెంకటరెడ్డి,మన్నెం రమణారెడ్డి,మన్నెం రఘుతిరెడ్డి, మన్నెం తిరుపతిరెడ్డి,మన్నెం జైపాల్ రెడ్డి,మన్నెం అనంతరెడ్డి,కేతిపెల్లి రాజిరెడ్డి,మన్నెం రాంరెడ్డి,పలకల సాంబరెడ్డి,పలకల సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం... ఆగమైన అన్నదాత



పరకాల, డిసెంబర్ 02 ,సూర్య న్యూస్: పరకాలలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షం వల్ల అన్నదాతలు ఆగమయ్యారు. విక్రయానికి తెచ్చిన ధాన్యం తేమశాతం ఎక్కువగా ఉండడంతో పరకాల వ్యవసాయ మార్కెట్లో రాసులుగా పోసుకున్నారు . ఈ నేపథ్యంలో సాయంత్రం



కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది . పెంగల్ తుపానుతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సందర్భంగా ఆదివారం చిరుజల్లులు కురిసాయి. సోమవారం సాయంత్రం ఒకేసారి మబ్బులు రావడం తోపాటు ఓ మోస్తారు వర్షం పడడంతో రైతులు ఆగమైనారు. విక్రయానికి తెచ్చిన ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది.



# ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్ , డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణిలో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫ రెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, జనగామ ఆర్డీఓ గోపీరాం, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంక న్నలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఫిర్యాదులను స్వీకరించారు.





ఈ సందర్భంగా 24 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దర ఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, అప్పటికప్పుడు దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వేగం పెంచి త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు.ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, డిఎఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ టౌన్, డిసెంబర్ 02 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి ,వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి లు పాల్గొని ప్రజల సమస్యల పైన వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులు 10,011 కాగా 9,347 దరఖాస్తులను పరిష్కరించినట్లు తెలిపారు . సోమవారం జరిగిన ప్రజావాణి దరఖాస్తులను కలిపి మొత్తం 772 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం నిర్వహించిన ప్రజావాణి లో 108 దరఖాస్తులు వచ్చాయని తెలి పారు. వాటిని సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలలో పాల్గొనే క్రీడాకారులు జట్ల వివరాలు నమోదు చేసుకోవాలి

### ఎంపీడీవో సుమన వాణి

తాడ్వాయి డిసెంబర్ 02మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 7, 8 తారీకులలో గ్రామ స్థాయిలో జరుగు సీఎం కప్ క్రీడల్లో పాల్గొనె క్రీడాకారులు ఈనెల 5వ తారీఖు లోపు గ్రామపంచాయతీలలో జట్టు వివరాలు వారు పాల్గొనే క్రీడ ల పేరు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో సుమనవాని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.14 సంవత్సరాల నుంచి 36 సంవత్సరాల లోపు గల వారు తమకు ఆసక్తిగల క్రీడలలో పాల్గొని అవకాశం ఉందని వివరించారు. గ్రామ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో10 నుంచి 12 తారీకులలో జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించనున్నట్లు వివరించారు.ఆసక్తిగల క్రీడాకారులు తమ పూర్తి వివరాలను గ్రామపంచాయతీలలో నమోదు చేసుకోవాలని వివరించారు

## రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిం చిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.జిల్లాకు 10 రోజుల పర్యటకు విచ్చేసిన ఆరుగురు సభ్యులు గల కేంద్ర సెక్షన్ అధికారుల బృందం కాటారం, రేగొండ మండలాల్లో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రా లు, మహిళా స్వయం సహాయక సంఘాలు, పార్కులు, డంపింగ్ యార్డులు తదితర పథకాలను పరిశీలించామని తెలిపారు. పర్యటన పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సెక్షన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుత గత నెల 26 వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు కేంద్ర బృందం జిల్లాలో పలు మండలాల్లో పర్యటించిందని అన్నారు. ఈ



సందర్భంగా క్షేత్ర స్థాయి పర్యటనలో గమనించిన అంశాలు, పర్యటన ఎలా ఉంది, ఏమేమి అంశాలు గమనించారని అడిగి తెలుసుకుని వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ జిల్లాలో పంటల సాగు, ప్రభుత్వ పథకాలపై పరిశీలనపై అవగాహన పొందడం ఉద్యోగి భావి జీవితానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన అధికారుల బృందం జిల్లాకు పర్యటనకు రావడం చాలా సంతోషమని తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల బృందానికి బెస్ట్ విషెస్ తెలిపారు.జిల్లా పర్యటన ఎంత సంతృప్తినిచ్చిందని , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకునే అవకాశం కలిగిందని, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, ఆర్డిఓ మంగిలాల్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### ఎంపీడీఓ అడ్డూరి బాబు



కాటారం, డిసెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు అన్నారు. సోమవారం ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని కెజీబీవీపీ పాఠశాలలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడ పోటీలతో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఎంఈఓ శ్రీదేవి, పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరి, విజయ, సరిత, అరుణ, నలిని, శ్రీలత, లక్ష్మి, శిరీష, సుజాత, మణిమాల, రాజమణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు...

## రైతుల రుణమాఫీ పూర్తయినట్టా?మరి కానట్టా!

భీమదేవరపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని రైతులు ప్రభుత్వ రుణమాఫీ పై ఆందోళన చెందుతున్నారు ముఖ్యమంత్రి మాట్లాడిన మాటల ప్రకారం 100% రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తయిందని చెబుతుంటే రెండు లక్షల పైబడిన వారి మాట ఏమిటి వారికి రుణమాఫీ వర్తిస్తుందా లేదా!అనే సందిగ్ధంలో యువ రైతులు మండలంలోని వివిధ వాట్సాప్ గ్రూప్ లలో వారి బాధను పంచుకుంటున్నారు రెండు లక్షల పైబడిన రుణమాఫీ జరగకపోతే పార్టీలకు అతీతంగా సొంత పార్టీ కార్యకర్తలే ఆందోళన బాట పట్టే అవకాశం లేకపోలేదు రెండు లక్షల పై రుణమాఫీ కానీ వారు ప్రభుత్వం దృష్టిలో రైతులు కారా వారి బాధలు ప్రభుత్వానికి పట్టవా ఏం చేస్తే మాకు రుణమాఫీ జరుగుతుంది మళ్లీ రైతులను రోడ్డెక్కిచ్చేలా చేస్తాయా గత ప్రభుత్వం రుణమాఫీ విషయంలోనూ లక్ష లోపు అని చెప్పి ఒక్క రూపాయి తగ్గినందుకే రుణమాఫీ చేయలేదని కాంగ్రెస్కు ఓటేస్తే ఇప్పుడు 2 లక్షల లోపు అని పేచీ పెట్టడం రైతులను మోసగించడమే అవుతుందని రుణమాఫీ కానీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు త్వరలో రైతులకు పూర్తిస్థాయిలో క్లారిటీ ఇవ్వకపోతే మండలంలోని రైతులు ధర్నాలు చేయడానికి ప్రభుత్వ వ్యతిరేకంగా మారడానికి సంసిద్ధం కావాలని అనుకుంటున్నారు . కనుక వెంటనే ప్రభుత్వం రెండు లక్షల పైన ఉన్న రుణ మాఫీ కానీ రైతులకు భరోసాను ఇచ్చే విధంగా కార్యాచరణ గాని మంత్రి చే హామీ గాని రాకపోతే రైతులు రోడ్డు ఎక్కే ప్రమాదం ఉంది.వెంటనే రైతులకు సంబంధించిన రుణమాఫీ పై క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.



## పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ సూర్య: ఎవరి ప్రమేయం లేకుండా,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలనిజిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా 18 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అలసత్వం వహించవద్దని ఎస్పి పేర్కొన్నారు.

## యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



గీసుగొండ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య)సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో యోగా శిక్షణ తరగతులను స్పెషల్ ఆఫీసర్ హరి ప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ ఆసనాలు వేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి డి ప్రమీల దేవి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వైదం రాజు,స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ బాబు,మాజీ ఎంపీపీ సౌజన్య, యోగ ఇన్స్ పెక్టర్ లుబోయిన మహేష్ , సంఘ మేఘన, హెచ్ఎం అరుణ ,శంకర్ ,గ్రామ కారోబార్ శంకర్, సిబ్బంది,ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాష్ ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ గౌడ్

### మృతుని కుటుంబానికి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ పరామర్శ



టేకుమట్ల డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య: టేకుమట్ల మండలం పెద్దాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి బొల్లి కొండ రాజయ్య గౌడ్ చిన్న కుమారుడు ఆకాష్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా,సోమవారం ఆయన ప్రథమ వర్ధంతి పెదపల్లి గ్రామం లో జరుగగా టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,నాయకులతో హాజరై,ఆకాష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేసి.రాజయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్ గౌడ్,పొన్నం సాంబయ్య, కోశాధికారి శాస్త్రవేత్త కిరణ్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,ఓబీసీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరగంటి శంకర్ గౌడ్.జిల్లా సీనియర్ నాయకులు,దొంతుల శ్రీనివాస్,కొయ్యల చిరంజీవి, టేకుమట్ల టౌన్ ప్రెసిడెంట్ పేరుమండ్ల క్రాంతి గౌడ్,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల యశ్వంత్,గుర్రపు రాంబాబు, వ్యాసనవేని సతీష్ రావు,దాసరి కుమార్,బూడిద సరోత్తం,బాలు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుట్టపై అభివృద్ధి పనులకు లక్ష విరాళం అందచేసిన పెగళ్ళపాటి దంపతులు



గీసుగొండ డిసెంబర్2 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ గ్రామంలోని చారిత్రక పుణ్య క్షేత్రంశ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై శాశ్వత రేకుల పందిరి నిర్మాణానికి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్, సామాజిక సేవకులు పెగళ్ళపాటి గీత -లక్ష్మీనారాయణ దంపతులు 1లక్ష నూట పదహార్ల బృహత్తర విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం జాతర చైర్మన్ ఏనుగుల సాంబరెడ్డి, శ్రీ బసవేశ్వర శివాలయం చైర్మన్ చాడ సంజీవరెడ్డి,దేవాలయ కమిటీ సభ్యులు రామా కుమారస్వామి,యాదగిరి లక్ష్మణ్ గురుస్వామి,ముల్క ప్రసాద్ వాజపేయి పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్టు పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షులు గా పారనంది బిక్షపతి మాదిగ

### ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులుగా రేణుకుంట్ల శంకర్ మాదిగ

### ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ







టేకుమట్ల డిసెంబర్ 02 మేజర్ న్యూస్ సూర్య:మహాజన సోషలిస్టు పార్టీ ( ఎం ఎస్ పి ) టేకుమట్ల మండల అధ్యక్షులుగా పారనంది బిక్షపతి మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు గా రేణుకుంట్ల శంకర్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిజయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ తెలిపారు.ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఆర్ ఎం ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం, మహాజన సోషలిస్ట్ పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన కమిటీల పునర్నిర్మాణం ద్వారా రానున్న రోజుల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి,మహాజన సోషలిస్టు పార్టీ ని బలోపేతం చేయాలని మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ 30ఏళ్ల పోరాట చరిత్ర ఫలితం ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వెలబడడం జరిగిందని సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వాగతిస్తున్నాం భారతదేశంలో అన్ని రాష్ట్రాల కన్నా ముందు వర్గీకరణ చేసి మాదిగల చిరకాల కోరిక అయినా వర్గీకరణ చేసి తీరుతామని అవసరమైతే ఆర్డినెన్స్ ద్వారా ఉద్యోగం నోటిఫికేషన్ ఆపి వర్గీకరణ చేసిన తర్వాత ఉద్యోగం నోటిఫికేషన్లు ఇస్తానని మాదిగలకు 59 ఉపకులాలకు సమాన న్యాయం చేస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి మాలల కొమ్ముకాస్తూ వర్గీకరణ అంశాన్ని పక్కకు పెట్టి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం సిగ్గుచేటు అని ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దె దిగావాల్సిందిగా అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. మహాజన సోషల్టు పార్టీ మండల కమిటి అధ్యక్షులుగా బిక్షపతి మాదిగ.గౌరవ అధ్యక్షులు:అక్కల రాజయ్య మాదిగ..అధ్యక్షులు పారనంది. బిక్షపతి మాదిగ సంయుక్త కార్యదర్శి :అక్కల భద్రయ్య మాదిగ.ఉపాధ్యక్షులు బోయిని కిష్టయ్య మాదిగ.ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య మాదిగ సహాయ కార్యదర్శి :ఎలుకటి నర్సయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల కమిటి అధ్యక్షుడిగా శంకర్ మాదిగ.. గౌరవ అధ్యక్షులు :మచ్చ సారయ్య మాదిగ అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ప్రధానకార్యదర్శి :ఇల్లందుల శంకర్ మాదిగ మాదిగ విద్యార్థి సమాఖ్య మండలం కమిటీ అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్..అధ్యక్షులు : మచ్చ శ్రీకాంత్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం నూతనఎన్నికైన మహాజన సోషలిస్ట్ పార్టీ , ఎం ఆర్ పి ఎస్ , విద్యార్థి సమాఖ్య కమిటి అధ్యక్షులు అందరూ జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన, ఆయన అడుగు జాడల్లో నడుస్తూ, శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వారు అన్నారు.

# ఖబడ్దార్ రాజయ్య ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు



**అవినీతి,కమీషన్ల రాజయ్య ఆరోపణలు మానుకో**

**కడియం చేసే అభివృద్ధి ఓర్వలేక మాట్లాడుతున్నావు**

**నీతి నిజాయితీకి మారుపేరు ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్2,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసే అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అవాక్కులు చేవాక్కులు పేళుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి విమర్శించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో విలేకర్లతో శిరీష్ రెడ్డి మాట్లాడుతూగత 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పని చేసిన రాజయ్య, అభివృద్ధిని మరిచి అవినీతిని పెంచిన ఘనుడని ఆరోపించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏడాది కాలంలోనే కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక కడియం పై రాజయ్య అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నటువంటి తాటికొండ రాజయ్య కోలాటాలకు,అవినీతి,కమిషన్లకు పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు.

రాజయ్య ను ప్రజలు చీకొట్టినా సిగ్గులే కుండా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. అధికార పార్టీలో ఎమ్మెల్యే గా ఉన్న రాజయ్య 10 సంవత్సరాలలో నియోజ కవర్గంలో చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. 10 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నియోజకవర్గం అభివృద్ధి కొరకు 400 కోట్ల నిదులు మం జూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరిదన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఆఫీసుకాంప్లెక్స్,ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లేక్స్,వెజ్,నాన్ వెజ్ మార్కెట్,ప్రభుత్వ డిగ్రీ కాలేజి,100 పడకల ఆసుపత్రి, అర్ఎస్ ఘనపూర్ దేవాదుల కెనాల్ మరమ్మత్తు పనులకు రూ 148.76 కోట్ల నిధులు మంజూరు చేయించిన మహానుభావుడు కడియమన్నారు. పలు అభివృద్ధి పనులకు జీవో ప్రొసీడింగ్స్ తీసుకువచ్చి వాటి కాపీలను విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విలేకరులకు అందజేశారని గుర్తు చేశారు. అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలిచి గౌరవ సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ నెల కాకపోతే వచ్చే నెల సీఎం అపాయింట్మెంట్ దొరికిన వెంటనే అన్ని పనులకు శంఖుస్థాపనలు చేయించడం జరుగుతుందన్నారు. తొందరపడకు రాజయ్య ఊరికే ఎగిరెగిరి పడుతున్నావు నియోజకవర్గ అభివృద్ధికి ఎవరు కృషి చేస్తున్నారో త్వరలో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిపైన అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు,కార్యకర్తలు నిన్ను తరిమికొడతారని ఆరోజులు తొందరలోనే ఉన్నాయని ఖబడ్దార్ రాజయ్య అని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ పురుమాని రజాక్ యాదవ్,గాదేపాక సుధాక్ బాబు, దేవేందర్, గొట్టే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రుణమాఫీ చేసుడా మా రైతుల సావు సూసుడా ఏదో ఒకటి జరగాలి



**కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్**

నర్సింహుల పేట డిసెంబర్ 2 సూర్య మేజర్ న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసుడా లేక మా రైతుల మా రైతు సావు సూసుడా ఇందులో ఏదో ఒకటి జరగాలి. కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శి మందుల యాకూబ్. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ మండలంలోని 50 శాతం మంది రైతులందరికీ అందని ద్రాక్ష గానే మిగిలిందని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ అన్నారు. రుణమాఫీ కానీ రైతులతోటి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల అర్హత గల రైతులందరికీ రుణమాఫీ శాపంగా మారిందని ప్రభుత్వం ప్రకటించిన నాలుగు విడుతలల్లో రెండు లక్షల లోపు ఉన్న 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ప్రభుత్వం రెండు లక్షలకు పైగా ఉన్న మొత్తాన్ని తిరిగి బ్యాంకులో డిపాజిట్ చేస్తే రుణమాఫీ వర్తిస్తుందని మాయ మాటలు చెప్పి అమాయకమైన రైతుల తోటి నగదు మొత్తం జమ చేసుకుందని కానీ రుణమాఫీ చేయలేదు బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంతో ఒకరి ఆధార్ కార్డుకు మరొకరి అకౌంటు నెంబర్ను లింక్ చేయడం వల్ల 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు ప్రభుత్వమే రెండు లక్షల లోపు రుణాలు 100 శాతం మాఫీ అయిందని ఈరోజు పత్రికా ప్రకటన చేసింది మరి ఈ 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని మండిపడ్డారు.ప్రభుత్వ తప్పిదాల వల్ల రైతులు నష్టపోవాల్సిందేన రుణాలు ఇచ్చిన బ్యాంకర్లేమో నోటీసులు జారీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలో భాగంగా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. నర్సింహుల పేట మండల కేంద్రంలో 50 శాతం మంది రైతులు రుణమాఫీ కానీ వారు ఉన్నారన్నారు. తక్షణమే ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి ఇక్కడ రుణమాఫీ కానటువంటి రైతుల డాటాను సేకరించి వారికి రుణమాఫీ చేయాలి లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని రిలే నిరాహార దీక్షలు చేపట్టి అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ ప్రభుత్వం మాకు రుణమాఫీ చేసుడా లేక రైతుల సావు సూసుడా ఏదో ఒకటి తేలాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భయ మహేష్ రమేష్ సిరి నాయక్ అశోక్ రెడ్డి ఐలయ్య ఈర్య వెంకటయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు.





# పారిశుధ్య పనులను పరిశీలించిన అధికారులు

కాటారం, డిసెంబర్ 02, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో జరుగుతున్న పరిశుభ్రత, పారిశుధ్య పనులను సోమవారం కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మురుగు కాలువలను శుభ్రం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి షగిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ లో ప్రత్యేక అడ్మిషన్లు

చిట్యాల, డిసెంబర్ 2 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ మీడియట్ లో చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఈనెల 10 వరకు అవకాశం కల్పించినట్లు అసిస్టెంట్ కోఆర్డినేటర్ బుర్ర సదయ్య తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థిని అభ్యర్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో అడ్మిషన్ ఫీజు చెల్లించి పదవ తరగతి, ఇంటర్ లో అడ్మిషన్లు పొందవచ్చు అన్నారు. అడ్మిషన్ పొందిన వారికి ఏప్రిల్ మాసంలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్ ఒక సంవత్సరంలో పూర్తి చేయవచ్చును. పూర్తి సమాచారం కోసం మొబైల్ నెంబర్ 9490005525 ను సంప్రదించాలని బుర్ర సదయ్య కోరారు.

# కాజీపేట అభివృద్ధిలో వినయ్ అన్న పాత్ర కీలకం




**ఏనాడు ఉద్యమం చేయని వారు కూడా మాట్లాడుతున్నారు**

**వందలసార్లు గల్లీ నుంచి ఢిల్లీ దాకా అధికారులను కలిశాం**

**పదుల సంఖ్యలో మారిన జీఎంలను కలిశాం**

**కాజీపేట అభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేశాం**

**స్థాయి మరిచి విమర్శిస్తే ఊరుకోం**

**47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్**

కాజీపేట ,నవంబర్ 03, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట అభివృద్ధిలో వినయ్ అన్న పాత్ర కీలకమని ఏనాడు ఉద్యమం చేయని వారు కూడా మాట్లాడుతున్నారని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ అన్నారు. సోమవారం కాజీపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థాయి మరిచి విమర్శిస్తే ఊరుకోమని ఏనాడు ఉద్యమం చేయని వారు కూడా మాట్లాడుతున్నారని తెలిపారు. విశ్వసనీయత లేని వాళ్లు కూడా రాజకీయాల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయ పబ్బం గడుపు కోవడానికి, మెప్పు పొందడానికి విమర్శిస్తే ఊరుకోమన్నారు. కాజీపేట కేంద్రంగా కోచ్ ఫ్యాక్టరీ ఉద్యమంలో జరిగిన అఖిల పక్షం ఏ ఉద్యమంలో రాజేందర్ రెడ్డి పాల్గొనలేదన్నారు. కాజీపేట అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తామని ఉద్యమిస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు నార్లగిరి రమేష్, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, రంజిత్ కుమార్, అర్బన్ నాయకుడు సిరుమల్ల దశరథం, గబ్బెట శ్రీనివాస్, ఎండి అఫ్జల్, కొండ్ర శంకర్, తండమల్ల వేణు, ఎస్కె మహమ్మద్, బరిగెల వినయ్, బైరి ప్రభాకర్, సుంచు రఘురామ్, సదరం మహేష్, మండల సుబ్బు, అయ్యాల దానం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



గీసుగొండ డిసెంబర్ 2 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీసుగొండ జడ్పీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ డోనర్ జి.జ్యోష్ణ ప్రభ తల్లి గౌరిశెట్టి ఆత్మా భాయ్ జ్ఞాపకార్థం స్టడీ మెటీరియల్ ను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పట్టాభి, క్లబ్ ప్రెసిడెంట్ పి సురేష్ బాబు,సీనియర్ లయన్ సభ్యులు బి.నరసింహారెడ్డి, ఎండి జె.రెహమాన్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## డిసెంబర్ 7,8 తేదీలలో

## సీఎం కప్ గ్రామీణ క్రీడాకారుల ఎంపిక

### డిసెంబర్ 10-12 తేదీ వరకు

### మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

భీమదేవరపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలం లోని గ్రామీణ క్రీడాకారులకు సీఎం కప్ టోర్నీలో గ్రామస్థాయిలో గ్రామీణ క్రీడాకారుల ఎంపిక ఈనెల 7 8 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు గ్రామీణ స్థాయిలో సెలెక్ట్ అయిన క్రీడాకారులను మండల స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.గ్రామీణ స్థాయిలో అథ్లెటిక్స్ ఫుట్బాల్ కబడ్డీ వాలీబాల్ కోకో యోగ క్రీడలకు సంబంధించి గ్రామీణ స్థాయిలో సెలక్షన్స్ ఉంటుందని తెలిపారు.గ్రామీణ స్థాయిలో జరిగే క్రీడలకు పంచాయతీ సెక్రెటరీ గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్ పి ఈ టి సీనియర్ క్రీడాకారులు కమిటీ బాధ్యులుగా ఉంటారు.మండల స్థాయిలో నిర్వహించే పోటీలలో గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఆరు క్రీడలతో పాటు బ్యాడ్మింటన్ బాక్సింగ్ స్విమ్మింగ్ రెజ్లింగ్ బాస్కెట్బాల్ హ్యాండ్ బాల్ చెస్ బేస్బాల్ నెట్ బాల్ కిక్ బాక్సింగ్ సైక్లింగ్ ఊషు జూడో స్నూకర్ మొదలు క్రీడలను డిసెంబర్ 10 నుండి 12వ తేదీ మూడు రోజులు నిర్వహించ నున్నట్లు గెలిచిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో వీరేశం పేర్కొన్నారు.

## టీ ఈ ఈ1104 యూనియన్ హనుమకొండ

## జిల్లా రూరల్ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



భీమదేవరపల్లి డిసెంబర్ 2 మేజర్ న్యూస్ : టీఈఈ1104 యూనియన్ కొత్తకొండ హరిత హోటల్లో హనుమకొండ జిల్లా ప్రస్తుత ఏఈ.వెంకట రమణ హనుమకొండ జిల్లా సెక్రెటరీ కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో హనుమకొండ రూరల్ డివిజన్ నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగినది ఈ కమిటీలో డివిజన్ ప్రెసిడెంట్గ్ ఏ.మహేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.రామకృష్ణ డివిజన్ సెక్రెటరీ జే.మధుకర్ అడిషనల్ సెక్రటరీ శివకుమార్ ఎన్నిక చేయడం జరిగినది ఎన్నికైన సందర్భంగా వీరు మాట్లాడుతూ మేము యూనియన్ కోసం పాటు పడుతూ సభ్యుల సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు పోతామని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు షకీల్ అహ్మద్ ఎన్పీడీసీఎల్ కంపెనీ అడిషనల్ సెక్రెటరీ రంగారావు పాల్గొని ఆర్టిజన్ సమస్యలకు మరియు అన్ మ్యాన్ సమస్యలను పరిష్కారం సాధించడం లో రాష్ట్రస్థాయి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు తోడ్పడుతామని తెలియజేయడమే జరిగినవి ఈ సమావేశంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ్యూల్ జంపయ్య శంకర్ సృజన్ తిరుపతి మరియు మిగతా యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యేలు వివేక్,నాగరాజులకు మాదిగలపై ఎందుకింత అక్కసు

**అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల్లో**

**చిచ్చు పెడితే ఊరుకునేది లేదు**

**సుప్రీం కోర్ట్ తీర్పును ఉల్లంఘించి వ్యాఖ్యలు చేయడం తగదు**

**మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయాలనుకుంటే**

**చరిత్ర హీనులుగా మిగులుతారు**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,**

**బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్**



వర్ధన్నపేట, 02 డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): మాదిగల పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గడ్డం వివేక్,కేఆర్ నాగరాజు లకు అక్కసు ఎందుకని,మాదిగలను అణచి వేసే పనిలో ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాదిగలలోనే గ్రూపులను ప్రోత్సాహిస్తూ మాదిగలలో చీలికలు తెచ్చే పని చేస్తున్నారని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆరోపించారు. సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాల సామాజిక వర్గం పేరుతో దళితులలో, మాదిగలలో చీలికలు తెచ్చే విధంగా కుట్రలు పన్నారని ఆ కుట్రలో భాగంగానే మాలల సింహ గర్జన పేరుతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఇష్టా రీతిన మాట్లాడరని అన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ కావాల్సిందేనని,కొంతమంది మాలలు కానీ ఎమ్మెల్యేలు కులం ఏంటి అనేది కూడా తెలియని ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం, మంత్రి పదవి దక్కించుకోవాలనే దురుద్దేశంతో ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మాల ఎమ్మెల్యేలు అని చెప్పుకుంటూ తిరిగే ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే వారి నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి నెలకొంటుందన్నారు.మాలలు స్వశక్తి పై ఎదిగారని, ఎవరి అభివృద్ధిని మాలలు అడ్డుకోవడం లేదు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న నేతలు తమ కులం ఏంటో వారు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించి,మాదిగల పట్ల వివక్ష చూపుతున్న ఎమ్మెల్యేలు వివేక్,నాగరాజు,వినోద్, సత్యం, వంశీకృష్ణ ఇతర ఎమ్మెల్యేలపై ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొని ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.


## మండల ప్రధాన కార్యదర్శిగా కాసాని శ్రీకాంత్ యాదవ్



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్2,మేజర్ న్యూస్(సూర్య): యాదవ హక్కుల పోరాట సమితి మండల ప్రధాన కార్యదర్శిగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన కాసాని శ్రీకాంత్ యాదవ్ ను జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ యాదవ్ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సంఘ జిల్లా,మండల అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంద రాజేందర్ యాదవ్ (రాజు), మంచాల బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈవోకు సమ్మె నోటీసు ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్2,మేజర్ న్యూస్(సూర్య):విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ అప్పటివరకు పే స్కేల్ ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల విద్యాశాఖ అధికారికి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు సోమవారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘ బాధ్యులు గోరంట్ల యాదగిరి, ప్రగ్నపురం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భావితరానికి బంగారు బాటలు వేసేది విద్యశాఖ అని అన్నారు.అలాంటి విద్యాశాఖ ఆధీనంలోని సమగ్ర శిక్షలో ఆదర్శకులుగా పనిచేస్తున్న తాము కనీస ఉద్యోగ భద్రత లేకుండా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. విద్యాశాఖలోని సమగ్ర శిక్ష రాష్ట్రంలోని విద్యారంగా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. అంతేకాకుండా సమగ్ర శిక్షలో రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వ్రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా ఉన్న కమిటీచే ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఎంపికై జిల్లా స్థాయిలో,మండల స్థాయిలో, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో, పాఠశాల స్థాయిలో అలాగే కేజీబీవీ / యు ఆర్ ఎస్ లలో రాష్ట్ర స్థాయిలో 18 సంవత్సరాల నుండి దాదాపుగా 20,000 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. తమలో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారి యొక్క స్థితిగతుల దృష్టిలో ఉంచుకొని ఈ దిగువ సమస్యలను పరిష్కరించాలని కోరారు.సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు పే స్కేల్ అమలు కల్పించాలనీ,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 20 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించలన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియమాలలో వెయిటేజ్ కల్పించాలని, వీటిఐలకు 12 నెలలతో కూడిన వేతనం ఇవ్వాలని అన్నారు. తాము గతంలో పై డిమాండ్ల తో వరంగల్ జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేస్తున్న క్రమంలో తేదీ 13/9/ 2023 నాడు టీపీసీసీ చైర్మన్ హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ధర్నా పాయింట్ వద్దకు వచ్చి తమ నిరసనలకు మద్దతు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సంఘా



నాయకులను సచివాలయం పిలిపించి తమ డిమాండ్లను నెరవేర్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నేటి వరకు అనేకసార్లు ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ హామీ అమలు కాలేదని వాపోయారు. కాబట్టి ఇచ్చిన హామీనీ అమలు చేయాలని కోరుతూ,తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు 15 రోజుల పాటు వివిధ రూపాలలో నిరసనలు చేస్తామని తెలిపారు. అయినను సీఎం,రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే తర్వాత ఏ రోజైనా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరం నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు లవన్,రమేష్, శ్రీలత రామ తులసి,సునీత, సంధ్య, జ్యోతి,వెంకట స్వామి, రమా చంద్రశేఖర్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం లో మైత్రి ట్రాన్స్ క్లినిక్ సేవలు ప్రారంభం

### ప్రజా విజయోత్సవాల్లో భాగంగా

### మైత్రి ట్రాన్స్ క్లినిక్లను ప్రారంభించిన సీఎం

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి 33 మైత్రి ట్రాన్స్ క్లినిక్లను, 213 అంబులెన్స్ లు(136 - 108 వాహనాలు,77- 102 అమ్మఒడి వాహనాలు) ప్రారంభించడం జరిగింది. హనుమకొండ జిల్లాకు సంబంధించిన మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను ఎంజిఎం ఆసుపత్రిలో ప్రారంభించడం






జరిగింది. మైత్రి క్లినిక్ లో కౌన్సిలింగ్, లింగ్ ఆదారిత సేవలు, లైంగిక వ్యాధులకు చికిత్స, సామాజిక అర్హత సేవలు లభిస్తాయి.ఈ కార్యక్రమంలో కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ కే రామ్ కుమార్ రెడ్డి,సూపరింటెండెంట్ కె కిషోర్ కుమార్, హనుమకొండ డిఎంహెచ్ఓ డా ఏ. అప్పయ్య, ఆర్ఎంఓ డా మురళి, డా సిహెచ్ మధుబాబు ,డా శ్రీనివాస్ ,డా అరవింద్, ఆర్ఎంఓ డా అంబి, శ్రీనివాస క్లినిక్ కోఆర్డినేటర్ డా కీర్తి సతీష్ కుమార్ , డెమో వి అశోక్ రెడ్డి, ట్రాన్స్ జెండర్ అంబసీడర్స్ హాని, త్రిపుర, స్టార్ సొసైటీ ట్రాన్స్ మెన్ నుండి కిరణ్ నాయక్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు

చిట్యాల, డిసెంబర్ 2 మేజర్ న్యూస్: గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు . సోమవారం మండలంలోని నవాబుపేట శివారులో శాంతినగర్ కల్వర్టు బ్రిడ్జిలకు సోమవారం శంకుస్థాపన చేశారు. రేగొండ నుండి గర్మిళ్లపల్లి వరకు ఆర్ అండ్ బి రోడ్డు పరిధిలో ఉన్న లో లెవల్ బ్రిడ్జిల స్థానంలో హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి రెండు కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే చెప్పారు. 650 కోట్లతో నిర్మించే నేషనల్ హైవే పనులను 20 రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం ఐదు కోట్ల మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, మౌలిక సదు పాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం కు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు అనవసర నిందలు వేస్తూ విమర్శలు చేస్తున్నారని వాటిని ఉపసంహరించుకోవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాలు అమలు చేస్తుందని, అంశాల వారీగా 6 గ్యారంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మొకిరాల మధు వంశీకృష్ణ, అప్పం కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి, కామిడి రత్నాకర్ రెడ్డి, పువ్వాటి వెంకటేశ్వర్లు, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకోమురు, బోట్ల రవి, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, అల్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు

### బాధిత నిరుపేద కుటుంబానికి

# రు.20 వేల ఆర్థిక సాయం

చిల్పూర్, డిసెంబర్2,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన నిరుపేద భీమగోని కొమురయ్య గౌడ్ (57) అనారోగ్య కారణాలతో సోమవారం మృతి చెందాడు. మృతునిది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు చేయడానికి ఆర్థిక స్తోమత లేకపోయివడంతో గ్రామానికి చెందిన బాపు నాయక్, సంతోష్ ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమం ద్వారా 20 వేల రూపాయల విరాళాలు సేకరించి మృతుని భార్యకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గుగులోత్ సంతోష్ ,మోహన్, వెంకన్న, శ్రీనివాస్, శ్రీధర్, అజ్జిభయ్,భాస్కర్, యాదయ్య,సత్తయ్య,మధన్, వీరన్న,మోహన్ దాస్,భిక్షపతి ,మున్న, నవీన్, మధు, నాగేందర్,రామకోటి, టీల్లు,రవీందర్, రాజు తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.



## కార్తీక మాస సేవారాధన వన భోజన మహోత్సవం

## లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి వారి ఆతిథ్యంలో

## జిల్లా కోఆర్డినేటర్ లయన్ వి శారద




తొర్రూరు డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) కార్తీక మాస సేవారాధన వనమహోత్సవం తొర్రూరు లో నిర్వహించడం జరిగింది.. కార్తీక మాసంలో ప్రతీ రోజు ఒక పండుగలా ఉంటుందని, ఈకార్యక్రమానికి సతీ సమేతంగా విచ్చేసి,పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డిఅన్నారు.ఈ మహోత్సవంలో యఫ్ వి డి జి చంద్రశేఖర్ ఆర్య దంపతులు, మెంబర్ లయన్ టీ.వెంకట్ రెడ్డి దంపతులు, కోఆర్డినేటర్ లయన్ ఆర్ రమణారెడ్డి గెట్ కోఆర్డినేటర్ హరికిషన్ రెడ్డి లయన్ కృష్ణ బజాజ్ గారు, ఎల్ ఈ ఓ చైర్ పర్సన్ లయన్ సుభాష్ ,డిస్ట్రిక్ట్ లయన్ లీడర్స్,వివిధ క్లబ్ ల నిర్వాహకులు , సేవతరుని మెంబెర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## సేవా భావం పెంపొందించుకోవాలి

## స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య

## ఎస్ఎస్సీ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా అందజేత..





కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఒక్కరు సేవా భావం పెంపొందించుకోవాలని తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు కోట కనకయ్య అన్నారు.సోమవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య అధ్యక్షతన పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న జలగం వీరస్వామి ప్రియ శిష్యుడు హుస్నాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ధరావత్ తిరుపతి నాయక్ పాఠశాల హెచ్ఎం కోట కనకయ్య,తన గురువు జలగం వీరస్వామితో కలిసి పాఠశాలలోని 25 మంది ఎస్ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... ధరావత్ తిరుపతి తన గురువు జలగం వీరస్వామి కోరిక మేరకు విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం దాత తిరుపతిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వారి మిత్ర బృందం రమేష్ నాయక్, శీను నాయక్, భాస్కర్ నాయక్, రాజు నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశబోయిన వెంకన్న,ఎస్.నరేష్ కుమార్,జి.గోపికృష్ణ,టి. భార్గవి,ఎండి ఫాహీమ తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలి





## నూతనంగా ట్రైనింగ్ పూర్తి చేసుకొని సొంత జిల్లాలో విధులు నిర్వహించటానికి వచ్చిన పోలీస్ కానిస్టేబుల్స్ కు దిశానిర్దేశం చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్

మహబూబాబాద్,డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):-ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ దిశానిర్దేశం చేశారు. మహబూబాబాద్ జిల్లా నుండి 96 సివిల్, 46 ఏఆర్ కలిపి మొత్తం 142 మంది సెలెక్ట్ అయి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని మహబూబాబాద్ జిల్లాలో విధులు నిర్వహించడానికి రావడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణహా కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు.హా నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో మహబూబాబాద్ జిల్లలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు.హా పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీర్బ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్.ఐలు అనిల్, సోములు,నాగేశ్వర్రావు, ఆర్ఎస్ఐ శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ను సద్వినియోగం చేసుకోవాలి



## విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రామడుగు వెంకటాచారి

కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ను విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు రామడుగు వెంకటాచారి అన్నారు. కేసముద్రం మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ మాధ్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ప్రాంగణంలో కేసముద్రం, ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కేసముద్రం మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామడుగు వెంకటాచారి మాట్లాడుతూ.. ప్రధానంగా విశ్వబ్రాహ్మణ కుల సంఘం సభ్యులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కొరకు దరఖాస్తు చేసుకొని ఇట్టి పథకాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి సభ్యుడికి ఐదు రోజుల నుండి ఏడు రోజుల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని, శిక్షణ సమయంలో రోజు ఒక్కంటికి ప్రతి సభ్యుడికి రూ.500 స్టయిఫండ్ సైతం ఇస్తారని తెలిపారు.శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి ఉచితముగా రూ.15 వేల విలువ గల కుల వృత్తి పనులకు సంబంధించిన పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని రామడుగు వెంకటాచారి తెలిపారు.శిక్షణ పొందిన ప్రతి సభ్యుడికి బ్యాంకు ద్వారా మొదటిసారి రూ. ఒక లక్ష వరకు రుణం ఇవ్వబడుతుందని,ఇట్టి రుణానికి కేవలం 40 పైసల వడ్డీ మాత్రమే చెల్లించ వలసి ఉంటుందని, 18 నెలల వరకు తీసుకున్న రుణాన్ని మొత్తం బ్యాంకుకు తిరిగి చెల్లించవలసి ఉంటుందని, విషయాన్ని ప్రతి సభ్యుడు గమనించి ఈ పథకాన్ని ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని విశ్వబ్రాహ్మణ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు రామడుగు వెంకటాచారి సంఘ సభ్యులను కోరారు.

# జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం






## -అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్2,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మహబూబాద్ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు.ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ఐ యం ఏ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అనంతరం ఐ.యం. ఏ హాల్ జరిగిన కార్ర్యమంలో ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.అంతే కాకుండా విద్యార్థులు, అన్నీ శాఖల సమన్వయంతో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ వ్యాది నివారణ లో తమ వంతు పాత్ర పోషించాలన్నారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకూ వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన వివరించారు.హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఐ ఎం ఎ అధ్యక్షులు డాక్టర్ నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యంగా యువత హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీ సురేశ్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్ యం ఓ డాక్టర్ జగదీశ్వర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ శ్రవణ్ కుమార్, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ శ్రీమతి లీల, ఏ ఆర్ టి సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సురేందర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎయిడ్స్ ప్రాజెక్టు సి యెస్ ఓ సారయ్య, ఎస్ ఎస్ కె రమేష్ సర్వోదయ యూత్ యన్ జి ఓ శాంతారాజ్, విహన్ స్వచ్ఛంద సంస్త ప్రతినిదులు, ఆరోగ్య విద్యా బోదకులు కె వి రాజు, గీత, డి పి యం ఓ లు లవరం, యెల్లయ్య, వాల్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టి యన్ జి ఓ జిల్లా అద్యక్షులు వి శ్రీనివాస్, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అద్యాపకులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ




హసన్‌పర్తి, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్పర్తి హసన్పర్తి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు సోమవారం స్నాక్స్ పంపిణీ చేశారు. విద్యార్థుల యొక్క చదువును చురుకుగా కొనసాగించడం కోసం విద్యార్థుల శ్రేయస్సు కోరి లైన్స్ క్లబ్ తరఫున 10వ తరగతి విద్యార్థులకు సాయంత్రం క్లాసులలో స్నాక్స్ అందివ్వడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం స్నాక్స్ అందించడం అభినందనీయమన్నారు. పాఠశాలల అభివృద్ధికి పాటుపడాలని లైన్స్ క్లబ్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమం నెల రోజుల వరకు ప్రభుత్వ పాఠశాల బాలికల హసన్పర్తి విద్యార్థుల కోసం లైన్స్ క్లబ్ తీసుకుంటున్నటువంటి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతో విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడం కోసం కృషి చేస్తామన్నారు. పాఠశాలల అభివృద్ధిలో నిరంతరం కృషి చేస్తామని లైన్స్ క్లబ్ సభ్యులు హామీ ఇచ్చారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ కుమారస్వామి , ట్రెజరర్ బి శంకర్, జి ఎల్ టి డాక్టర్ దివి అజిత్ కుమార్ ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో ముగిసిన శిక్షణ శిబిరం




## శిక్షనార్థులకు పత్రాలు అందజేసిన డాక్టర్ రాజన్న

వరంగల్ ప్రతినిధి డిసెంబర్2 మేజర్ న్యూస్(సూర్య)కృషి విజ్ఞాన కేంద్రం లో వరంగల్ జిల్లా ఆత్మ వారి సౌజన్యంతో యువ మహిళా రైతులకు విలువ ఆధారిత మాంస ఉత్పత్తుల పై ఆరు రోజుల పాటు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం మామునూరులో నిర్వహించారు.చివరి రోజు జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ఎన్ రాజన్న కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ శిక్షనార్థులకు పత్రాలు అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమములో పొందిన విజ్ఞానాన్ని ఉపయోగించుకొని రైతులు ఆర్థికంగా తమ స్వశక్తి మీద తాము నిలబడే లాగా వ్యాపారాలను ప్రారంభించుకోవాలని కోరడం జరిగింది.యువత ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఇలాంటి వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులు కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందవచ్చని తద్వారా తమకై తాము ఉపాధి కల్పించుకోవడమే కాకుండా ఇతరులకు కూడా ఉపాధి కల్పించవచ్చని తెలియజేశారు. అనంతరం శిక్షణ కార్యక్రమం గురించి రైతులు తమ అనుభవాలను వ్యక్తం చేశారు. రైతులు ఈ కార్యక్రమం చాలా ఉపయోగంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు డాక్టర్లు అరుణ జ్యోతి,శశాంక్, సాయికిరణ్,గణేష్,రాజు రైతులు పాల్గొన్నారు.

## ముంబై ఒలంపియాడ్ కు తొర్రూర్ ఉపాధ్యాయురాలు వందన ఎంపిక



తొర్రూర్ డిసెంబర్ 02 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయునిగా రాపర్తి వందన హెచ్ బి సి ఎస్ సి ముంబై వారు నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఎక్స్పోజర్ క్యాంప్ ఫర్ టీచర్స్ కొరకు ఎంపికయ్యారు డిసెంబర్ 4. 2024 నుండి డిసెంబర్ 7. 2024 వరకు నాలుగు రోజులు హెచ్బిసిఎస్సి ముంబై నందు కెమిస్ట్రీ క్యాంప్ అటెండ్ కావడం కొరకు వెళ్లడం జరుగుతుంది. గతంలో హెచ్ బి సి ఎస్ నిర్వహించిన ఫిజిక్స్ మరియు ఆస్ట్రోనామిక్ క్యాంపులను కూడా వెళ్లి వచ్చి తగిన తర్ఫీదు పొంది విద్యార్థులతో ఆ విషయాలను పంచుకొని పాఠ్యాంశాలే కాక పోటీ ప్రపంచానికి తగిన విధంగా విద్యార్థులను ట్రైన్ చేయడంలో తన వంతు పాత్ర పోషించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ బృందం లింగమూర్తి, బ్రహ్మానంద రెడ్డి, వీరస్వామి, చంద్రమౌళి, యాకస్వామి, రేణుక, జ్యోతి తదితరులు అభినందించారు.

## రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలకు ఎంపిక



కేసముద్రం,డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య):ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ కు చెందిన 9వ, తరగతి విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు సోమవారం రోజున స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం మీద జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి అంద్రు రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రా,గైడ్ టీచర్ ని అభినందిస్తూ మంగళవారం హైదరాబాద్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుని,ఉపాధ్యా యులు విద్యార్థినిని అభినందించడం జరిగింది.

## ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్ట్ పై ధర్మసాగర్ విద్యార్థి రాష్ట్ర పోటీలకు ఎంపిక



ధర్మసాగర్ డిసెంబర్ 2 ( మేజర్ న్యూస్)బీ హనుమకొండ జిల్లా స్థాయి ఇన్స్పైర్ సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన 9వ తరగతి విద్యార్థిని మధుప్రియ ఉత్తమ ప్రదర్శన కనపర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఉపాధ్యాయులు కవిత సురేష్ లు సోమవారం తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద మధుప్రియ బృందం వరి సంచులలో లోడ్ చేయడానికి లెఫ్ట్ తయారుచేసి అందరి మన్ననలు పొందారు. (లిఫ్ట్ ఫర్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్) ఈ ప్రాజెక్టుపై రైతుల ధాన్యాన్ని సులభతరంగా గన్ని బ్యాగులో ఎలా నింపాలో అనే అంశాన్ని మోడల్గా ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ హనుమకొండ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఇన్స్పైర్ లో పాల్గొన్న విద్యార్థులు మధుప్రియ, రిత్విక, కార్తీక్, మనోజ్ లకు నిర్వాహకులు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, రామకృష్ణ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మాధవపురం విద్యార్థి రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక





మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్(సూర్య):స్థానిక మోడల్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 లో మాధవపురం ఉన్నత పాఠశాల విద్యార్థి మల్లెబోయిన ఉదయ్ కిరణ్ గణిత నమూనా సీనియర్ విభాగంలో సరూప త్రిభుజ నియమాలను ఉపయోగించి ఎత్తును కనుగొనుట అనే ప్రాజెక్టును గైడ్ టీచర్ చొల్లేటి పరమాత్మ పర్యవేక్షణలో ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ ప్రాజెక్టులోని ప్రధాన నియమాన్ని ఉపయోగించి ఎంతటి గరిష్ట ఎత్తునైనా ఒక దర్పణం మరియు మెజరింగ్ టేప్ సహాయంతో కనుగొనవచ్చును. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రి నారాయణ విద్యార్థిని మరియు గైడ్ టీచర్ ను అభినందించి సత్కరించారు . అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మూస ధోరణిలో కాకుండా అన్వేషణ పద్ధతిలో అభ్యసిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్నేహలత, నాగయ్య , రమాదేవి ,బాబు రెడ్డి, సుజాత సౌభాగ్య , హైమావతి, మమత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ బాలికల పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం



ధర్మసాగర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్ , ఎమ్మార్వో సదానందం లు క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాలు డిసెంబర్ మొదటి వారంలో నిర్వహిస్తున్నామని వార్తలు తెలిపారు. పాఠశాల ప్రారంభించిన ఈ పోటీలు ఈనెల 7, 8వ తేదీ నుండి ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఔత్సాహితులైన క్రీడాకారులు స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, మండల రెవెన్యూ అధికారి జి సదానందం,ఎంఈఓ రాందన్, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురం రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో చోరీ









### లక్ష రూపాయల విలువ చేసే ఆభరణాలు అపహరణ

### గౌడ కులదేవుడు కాటమయ్య విగ్రహాన్ని ధ్వంస చేసిన దుండగులు

### గౌడ కులస్తులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

పరకాల రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్: పరకాల పురపాలక సంఘం విలీన గ్రామమైన సీతారాంపురం తాటి వనం లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం 29వ తేదీ చోరీ జరిగింది. చోరీ చేసిన దుండగులు పక్కనే ఉన్న కాటమయ్య విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. తెల్లవారి గౌడ కులస్తులు తాటి వనంకు వచ్చి చూసేసరికి అమ్మవారి ఆలయంలో వస్తువులు అన్నీ చిందరవందరగా పడి ఉండడంతో భయభ్రాంతులకు గురైన గౌడ కులస్తులు అమ్మవారి మెడల ఉన్న ఆభరణాలు మరియు ఇతర వస్తువులు చూసేసరికి దొంగిలించబడ్డాయి. అమ్మవారి మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడు. మట్టెలు. పట్టీలు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే ఆభరణాలు అపహరణకు గురికావడం జరిగిందని గౌడ కులస్తులు తెలియజేశారు. అదే కాకుండా గౌడ కులస్తులకు కులదైవమైన కులదేవుడు కాటమయ్య విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేయడం జరిగిందని మా కుల దేవుడిని అవమానపరిచి మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయడం జరిగిందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీతారాంపురం తాటి వనంలో ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఈ చోరీ రెండోసారి జరిగిందని మొదటి సారీ చోరీ జరిగినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని. ఇప్పటివరకు దొంగలను పట్టుకోలేదని మళ్లీ రెండోసారి అమ్మవారి ఆలయం చోరికి గురై విగ్రహాలు విధ్వంసం కావడం జరిగిందని రెండోసారి కూడా పరకాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని గౌడ కులస్తులు తెలియజేశారు. పరకాల పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని దొంగతనం చేసి కాటమయ్య విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని పట్టుకుని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని గౌడ కులస్తులు వేడుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షులు పోషాల బిక్షపతి. బుర్ర రాజమౌళి. గునికంటి రవి. బండి హరినాథ్. తడక వేణు. జనగం రాజు. బొమ్మరాజు. పులి బాబురావు. కోరు కొప్పుల మొగిలి. శ్రీపతి నరసయ్య మరియు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల వైపు కాకుండా అభివృద్ధి వైపు మొగ్గు చూపాలి




### కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అధ్యాపక బృందంతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్

నెల్లికుదురుడిసెంబర్ 2 మేజర్ న్యూస్(సూర్య) యువత అభివృద్ధివైపు అడుగులువేసే తరుణంలో మాదకద్రవ్యాల వైపు కాకుండా అభివృద్ధి వైపే మొగ్గు చూపాలనిప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ బండి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్యఇచ్చిన సలహ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలోఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఉపాధ్యాయ బృందంతో కలిసి డ్రగ్స్ అభ్యుసుడ్ పోస్టర్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్,మత్తు పదార్థాల బారిన పడకుండా అభివృద్ధి వైపు అనుకున్న లక్ష్యాలను చేరే విధంగా కృషి చేయాలని అన్నారు. యువత ఎవరికి వారు అనుకోకుండాచెడు మార్గంలో వెళ్లే వారికి అర్థమయ్యేలాఅవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బంటు కవిరాజ్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్,రామ్మూర్తి,సుధాకర్,బాబు,సతీష్,ప్రదీప్,లక్ష్మణ్, అధ్యాపకేతరలు గౌరీ శంకర్,సైదా,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ




హనుమకొండ డిసెంబర్ 02, మేజర్ న్యూస్, (సూర్య)ప్రపంచ ఎయిడ్స్ దిన%శీ% సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో భద్రకాళి దేవాలయం ఆర్చ్ నుంచి నిర్వహించిన ర్యాలీ ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ సిహెచ్ రమేశ్ బాబు జెండా ఊపి ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు హెచ్ఐవి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ నియంత్రణ లో ప్రభుత్వం తో పాటు స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమన్నారు. ఈ ర్యాలీ కాకతీయ మెడికల్ కాలేజీలోని ఎన్నారై ఆడిటోరియం వరకు ప్లా కార్డులు, బ్యానర్లు, నినాదాలు, కళా జాత ప్రదర్శనలతో నిర్వహించడం జరిగినది. అనంతరం కాకతీయ మెడికల్ కాలేజీ లోని ఎన్నారై ఆడిటోరియం లో ప్రపంచ ఎయిడ్స్ దిన%శీ% సందర్భంగా హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశాని కి జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి జడ్జ్ క్షేమ దేశ్ పాండే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె తన సందేశంలో హెచ్ఐవి నియంత్రణ లో యువత పాత్ర చాలా ముఖ్యామని, తాము అవగాహన పెంపొందించుకొని ఇతరులకు అవగాహన కలిగించాలని అన్నారు. మానసికంగా, శరీరకంగా పూర్తి ఆరోగ్యంగా ఉన్నపుడు యువత తమ భవిష్యత్ లక్ష్యాలను సాధించడ%శీ% లో ముందుంటారన్నారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియ చేస్తూ తాము కూడా అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య మాట్లాడుతూ అందరి సమిష్టి కృషి వల్ల అవగాహన చాలా వరకు పెరిగిందని, అయినప్పటికీ ఇంకా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని, అందరం కలసి కట్టుగా కృషి చేసినట్లైతే పూర్తిగా నియంత్రించగలమన్నా రు. హెచ్ఐవి పాజిటివ్ గా ఉన్న వారు మనో ధైర్యం తో ముందుకు సాగాలని చికిత్స పూర్తిగా తీసుకోవాలని ఇతరులకు వ్యాధి సోకాకుండా తమ వంతు పాత్ర నిర్వహించాలన్నారు. జిల్లా లో ఐసిటిసి కేంద్రాలు 03, అలాగే మొబైల్ టెస్టింగ్, కౌన్సిలింగ్ సేవలు ఏ ఆర్ టి కేంద్రం సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లా లో ప్రతి నెల కొత్తగా 05 హెచ్ఐవి కేసులు నమోదు అవుతున్నాయన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చాలా మంది హెచ్ఐవి ఇన్ఫెక్షన్ తో ఉన్నవారు ఎయిడ్స్ స్టేజ్ కి రావడం లేదని నిర్ధారణ, కౌన్సిలింగ్, ఏఆర్ టి చికిత్స ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ 2023- 24 సంవత్సరంలో 31,205 వ్యక్తులకు హెచ్ఐవి రక్తపరీక్ష చేయగా 86 మంది హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందని, (0.28%). గర్భిణీ స్త్రీలు 28,682 హెచ్ఐవి రక్త పరీక్ష నిర్వహించిగా 11 మందికి కొత్తవారి కి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందని, (0.04%) ప్రస్తుతం ఏప్రిల్ 2024 నుంచి అక్టోబర్ వరకు 17218 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు నిర్వహించిన 37 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందని, (0.21%). గర్భిణీ స్త్రీలు 9049 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష నిర్వహించిగా తొమ్మిది మందికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు.(0.10%) చివరగా హెచ్ఐవి నియంత్రణ లో సేవలు అందించిన డాక్టర్లు, ఏఎన్ఎం లు, ఆశా లు, ల్యాబ్ టెక్ నిషియాన్ లు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు అంద చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ కాకతీయ యునివర్సిటి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ నారాయణ, కె శ్రీనివాస రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, జిఎంహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ అంబరీశ్,టి బి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కె లలితా దేవి,డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఇఫ్తాధర్ అహ్మద్, డాప్కో మేనేజర్ స్వప్న మాధురి,ఎల్ ఓ డీ ఐ నుండి ఫాదర్ ఇన్న రెడ్డి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి కె శ్రీనివాసరావు జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, ట్రైన్స్ జెండర్సరాష్ట్ర అధ్యక్షురాలు లైలాకరుణమైత్రి సొసైటి, హెచ్ఈఓ సందెల శ్రీనివాస్, డాప్కో నుండి రామకృష్ణ, కమలాకర్, కరుణమైత్రి పాజిటివ్ నెట్వర్క్, రుద్రమదేవి మహిళా మండలి, మారి, వార్డు ట్రాక్కెర్స్ ఎన్ జి ఓ, వార్డు మైగ్రంట్స్, లింక్ వర్కర్స్ స్కీమ్, బారి ఎస్ వై జీరో జీరో ఎస్ సి,వి ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, ఐసిటిసి కౌనిసిలర్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిక్షణ విద్యార్థినిలు, ఎన్ ఎస్ ఎస్ కమడెంటెంట్, విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత చైతన్య, అవగాహన కార్యక్రమాల ద్వారా హెచ్ఐవి ని నివారించొచ్చు




### కోడిమాల శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి

వరంగల్ డిసెంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య)గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని తూర్పు నియోజకవర్గం వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట లో ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యం లో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. హెచ్ఐవి మహమ్మారి ప్రస్తుతం మళ్లీ విజృంభిస్తున్నదని, దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ప్రతి ఒక్కరూ ముఖ్యంగా ఎన్జీవోస్, ఎన్ఎస్ఎస్ వారు సామాజిక బాధ్యతగా స్వీకరించి యువత దీని బారిన పడకుండా కాపాడాలని కోరారు. కెఎంసి ఎన్నారై భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గత 20 సంవత్సరాలుగా హెచ్ఐవి, ఎయిడ్స్, రక్తదానాలపై చైతన్య ర్యాలీ లు, లఘు నాటికలు,సెమినార్స్ మొదలగు హెచ్ఐవి నిర్మూలనలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినందున వీరిని హన్మకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ అప్పయ్య ప్రశంస పత్రం తో వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ వాలంటీర్ ఫయాజ్, శివరాజ్, కె సాకేత్, దేవిశ్రీ ప్రసాద్, సాయి హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికాన్ని జయించి డాక్టరేట్ సాదించిన జాటోత్ రామన్న నాయక్



దేవరుప్పుల డిసెంబర్ 02 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పడమటి తండాకు చెందిన జాటోత్ బిచ్యా – హాస్లీ దంపతుల కుమారుడు జాటోత్ రామన్న నాయక్ బాల్యం నుంచి ఉన్నత విద్య వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదివాడు. ఉన్నత చదువులకై పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి డాక్టరేట్ సాదించాలనే ఒక విజయ సంకల్పంతో ఉస్మానియా యూనివర్సిటీ రసాయన విభాగంలో చేరారు. డాక్టర్ కె. శివకుమార్ ఆధ్వర్యంలో రసాయన శాస్త్రం అనే అంశంపై పరిశోధనలు పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందారు. రామన్న నాయక్ చేసిన పరిశోధనలు విజయవంతంగా ముగిసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ పట్టాను అందించారు. రామన్న నాయక్ తల్లిదండ్రులు దినసరి కూలీలుగా పని చేస్తూ తన కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థానంలో ఉండాలని అంబేద్కర్ సూచించిన చదువు అనే ఆయుధాన్ని ఉపయోగించుకుని తన జీవితాన్ని ఉన్నతంగా మార్చుకునేందుకు అంచెలంచెలుగా చదివి ఉన్నత స్థానాన్ని పొందారు. ఈ సందర్భంగా రాజన్నను ప్రోత్సహించిన తన తల్లిదండ్రులకు, తన సతీమణి హరిత కు, చిన్ననాటి స్నేహితులకు, బంధుమిత్రులకు, గ్రామ వాసులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. పేదరికాన్ని జయించి డాక్టరేట్ సాగించడం పట్ల గ్రామస్తులు బంధుమిత్రులు, రామన్న నాయక్ స్నేన్నిహితులు అభినందించారు.

## వరంగల్ జిల్లా మేరు సంఘం మహిళా అధ్యక్షురాలు గా సోమ లక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక



వరంగల్ డిసెంబర్ 02, మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ జిల్లా మేరు సంఘం మహిళా అధ్యక్షురాలు గా సోమాలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేర సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ ఆధ్వర్యం లో వరంగల్ జిల్లా మేరు సంఘం కార్యాలయం లో జిల్లా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా లో గల అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా సోమ లక్ష్మి మాట్లాడుతూవరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గా పదవి ఇచ్చి నందుకు పెండ్యాల హరి ప్రసాద్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, మేరు కులం అభివృద్ధి చెందాలంటే మహిళల ప్రాముఖ్యత ఎంతగానో ఉందని, పురుషుల తో సమానంగా మహిళలు కూడా అన్ని సమావేశాల లో పాలుగొని తమవంతు సహకారంగా తమ కుల వృత్తి ని తమ జీవితాలను అభివృద్ధి పదంలో నడిపించుకోవాలని సోమ లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, నందగిరి రజినీకాంత్, పెండ్యాల శ్రీధర్, కార్యదర్శులు గట్ల కృష్ణ, సంఘ సంజీవ, రామగిరి యాదగిరి, అడప నరసింగరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కర్నె రవీందర్, రామగిరి గురునాథ్, సోమ శివకుమార్,వరంగల్ పట్టణ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఓడపల్లి వీరన్న, గూడూరు బాలాజీ, వరంగల్ మండల అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు సోమ మధుకర్, బోలకొండ కృష్ణ , మహిళా కోశాధికారి వరంగల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొడిశెట్టి సుధాకర్,కర్నె వాసుదేవ్, ఓడపల్లి ప్రభాకర్, వోడపల్లి సర్వేశ్వర్, సోమ అశోక్, నోముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసులచే పిడిఎస్ బియ్యం పట్టివేత



ధర్మసాగర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్ ధర్మసాగర్ మండలం రాంపూర్ శివారులో పిడిఎస్ బియ్యాన్ని టాస్కోఫ్బర్స్ పోలీసులు సీజ్ చేసి ధర్మసాగర్ పోలీస్ స్టేషన్కు సోమవారం అప్పగించినట్లు స్థానిక ఎస్సై నరసింహ సోమవారం తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మసాగర్ మండలం రాంపూర్ శివారులో జెఎస్ఎమ్ పౌల్ట్రీ ఫారని నిర్వహిస్తున్న తక్కలపల్లి కిషన్ రావు తండ్రి జగన్నాధ రావు వయస్సు 65 సంవత్సరాలు క్యాస్ట్ వెలమ హంటర్ రోడ్డులో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈయన రాంపూర్ శివారులో నిర్వహిస్తున్న కోళ్ల ఫామ్ కు 11 కింటల్లా పిడిఎఫ్ బియ్యాన్ని దాదాపు 29 రూపాయల విలువగల బియ్యాన్ని కొనుగోలు చేసి నట్లు తెలిపారు. పిడిఎఫ్ బియ్యాన్ని కొనుగోలు చేయటం నేరమని ఎవరైనా కొనుగోలు చేసి అమ్మకాలు చేరుకున్నట్లయితే క్రిమినల్ కేసులు కడతామని స్థానిక ఎస్సై నరసింహారావు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో కొనుగోలు చేసిన బియ్యం కోళ్లకు పెడుతూ క్రిమినల్ కేసుల కు గురికా వద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి మధుసూదన్, సిఐ బాబు లాల్ తో పాటు స్థానిక ఐఎస్ఐ పోచయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కేసును ఎస్ఐ నరసింహ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ధర్మసాగర్ బాలికల పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభం



ధర్మసాగర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్థానిక ఎంపీడీవో అనిల్ కుమార్ , ఎమ్మార్వో సదానందం లు క్రీడా పోటీలను ప్రారంభించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమాలు డిసెంబర్ మొదటి వారంలో నిర్వహిస్తున్నామని వార్తలు తెలిపారు. పాఠశాల ప్రారంభించిన ఈ పోటీలు ఈనెల 7, 8వ తేదీ నుండి ప్రతి గ్రామంలో నిర్వహిస్తామని ఔత్సాహితులైన క్రీడాకారులు స్వచ్ఛందంగా పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, మండల రెవెన్యూ అధికారి జి సదానందం,ఎంఈఓ రాందన్, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ధర్మ ప్రకాష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పిస్తూ భారీగా ర్యాలీ నిర్వహణ



## ۩డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అప్పయ్య

హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య:ప్రపంచ ఎయిడ్స్ దిన సంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో భద్రకాళి దేవాలయం ఆర్చ్ నుండి కాకతీయ మెడికల్ కాలేజ్ వరకు నిర్వహించిన ర్యాలీని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా ప్రిన్సిపల్ జడ్జ్ సిహెచ్ రమేశ్ బాబు జెండా ఊపి ప్రాంభించారు.ప్లా కార్డులు, బ్యానర్లు, నినాదాలు, కళా జాత ప్రదర్శనలతో నిర్వహించిన ఈ ర్యాలీలో వారు హెచ్ఐవి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ముఖ్యంగా యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దిన సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశానికి జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి జడ్జ్ క్షేమ దేశ్ పాండే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె తన సందేశంలో హెచ్ఐవి నియంత్రణలో యువత పాత్ర చాలా ముఖ్యామని తాము అవగాహన పెంపొందించుకొని ఇతరులకు అవగాహన కలిగించాలని మానసికంగా, శరీరకంగా పూర్తి ఆరోగ్యంగా ఉన్నపుడు యువత తమ భవిష్యత్ లక్ష్యాలను సాధించడంలో ముందుంటారన్నారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణ లో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పాత్ర ప్రశంసనీయమన్నారు. అందరి సమిష్టి కృషి వల్ల అవగాహన చాలా వరకు పెరిగిందని అయినప్పటికీ ఇంకా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. అందరం కలసి కట్టుగా కృషి చేసినట్లైతే పూర్తిగా నియంత్రించగలమన్నారు. వ్యాధిగ్రస్తులు మనోధర్యంతో ముందుకు సాగాలని ఎవరికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ చికిత్స పూర్తిగా తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఐసిటిసి కేంద్రాలు 03, అలాగే మొబైల్ టెస్టింగ్ కౌన్సిలింగ్ సేవలు ఏఆర్టి కేంద్రం సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో ప్రతి నెల కొత్తగా 05 హెచ్ఐవి కేసులు నమోదు అవుతున్నాయన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చాలా మంది హెచ్ఐవి ఇన్ఫెక్షన్ తో ఉన్నవారు ఎయిడ్స్ స్టేజ్ కి రావడం లేదని నిర్ధారణ, కౌన్సిలింగ్, ఏఆర్టి చికిత్స ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్. టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ 2023- 24 సంవత్సరంలో 31,205 వ్యక్తులకు హెచ్ఐవి రక్తపరీక్ష చేయగా 86 మంది హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగిందని (0.28%). గర్భిణీ స్త్రీలు 28,682 హెచ్ఐవి రక్త పరీక్ష నిర్వహించిగా 11 మందికి కొత్తవారికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగింది(0.04%). ప్రస్తుతం ఏప్రిల్ 2024 నుంచి అక్టోబర్ వరకు 17218 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు నిర్వహించిన 37 మందికి హెచ్ఐవి ఉన్నట్లుగా నిర్ధారించడం జరిగింది(0.21%). గర్భిణీ స్త్రీలు 9049 మందికి హెచ్ఐవి వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్ష నిర్వహించిగా తొమ్మిది మందికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందన్నారు.(0.10%).చివరగా హెచ్ఐవి నియంత్రణలో సేవలు అందించిన డాక్టర్లు, ఏఎన్ఎం లు, ఆశా లు, ల్యాబ్ టెక్ నిషియాన్ లు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు ప్రశంస పత్రాలు అంద చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అదనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్.టి. మదన్ మోహన్ రావు, కాకతీయ యునివర్సిటి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ నారాయణ, కె. శ్రీనివాసరావు, కె. శ్రీనివాస రావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విజయ్ కుమార్, జిఎంహెచ్ ఆర్ఎంఓ డాక్టర్ అంబరీశ్,టిబి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్. కె. లలితా దేవి, డాక్టర్ హిమ బిందు, డాక్టర్ ఇఫ్తాధర్ అహ్మద్, , డాప్కో మేనేజర్ స్వప్న మాధురి, లోబడి సంస్థ నుండి ఫాదర్ ఇన్న రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, కరుణమైత్రి సొసైటి, హెచ్ఈఓ సందెలశ్రీనివాస్, డాప్కో నుండి రామకృష్ణ, కమలాకర్, కరుణమైత్రి పాజిటివ్ నెట్వర్క్, రుద్రమదేవి మహిళా మండలి, మారి, వార్డు ట్రాక్కర్స్ ఎన్జీవో, వార్డు మైగ్రంట్స్, లింక్ వర్కర్స్ స్కీమ్, బారి ఎస్ వైఒఒఎస్సీ, విఆర్జీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సిబ్బంది, ఐసిటిసి కౌనిసిలర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల శిక్షణ విద్యార్థినిలు, ఎన్సిసి కమడెంటెంట్ , విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎమ్మార్వో సదానందం



ధర్మసాగర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్)ధర్మసాగర్ మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులకు ఎలా అందిస్తున్నారని అంశాలపై స్థానిక ఎమ్మార్వో సాధారణంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులపై వస్తున్న ఫిర్యాదుల మేరకే ఇద్దరు సభ్యులను మార్చినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత సభ్యులు ఎలాంటి పొరపాట్లకు తావీయకుండా నెల రోజులపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎలా మధ్యాహ్న భోజన అందించాలో తూచా తప్పకుండా విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు.

మరోసారి ఫిర్యాదులు వచ్చినట్లయితే మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్న గ్రూపును మార్చి వేరే వాళ్లకు ఇస్తామని ఎమ్మార్వో కచ్చితంగా తెలియజేశారు. అధికారులంతా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి ఇలాంటి వంటకాల్ని విద్యార్థులకు అందించాలని కోరారు. ఎమ్మార్వో వెంట స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్, ఎంఈఓ రామ్ దన్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు బావిలో పడి బాలిక మృతి



కేసముద్రం, డిసెంబర్ 2, మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు బోడ శ్రావణి (17) అనే బాలిక వ్యవసాయ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. సోమవారం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. కేసముద్రం మండలం బోడ మంచ్య తండకు చెందిన బోడ దేవి,లాలియా దంపతుల కుమార్తె మృతురాలు శ్రావణి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. సోమవారం తమ ఇంటికి సమీపంలో ఉన్న ఓ వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందినట్లు తెలిపారు.శ్రావణి మృతి విషయమై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## పేద కుటుంబానికి 4000 ఆర్థిక సాయం అందజేత



పర్వతగిరి( డిసెంబర్ 2 )సూర్య న్యూస్పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన బొంపల్లి వేణుగోపాలరావు గత కొంతకాలంగా గుండె సంబంధిత బాధతో బాధపడుతున్నారు. ఆపరేషన్ సర్జరీ ఖర్చుల నిమిత్తం 4000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని సోమవారం వారి ఇంటికి వెళ్లి కిసాన్ సెల్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ మండల ఎస్టీ సెల్ బానోతు భాస్కర్ తురకల సోమరం మాజీ ఎంపీటీసీ లచ్చు నాయక్ నాయకులు పోకల శంకర్ దుర్గేష్ కొత్తపెల్లి రాకేష్ దుగ్యాల వసంతం కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు

## వేములపల్లిలో పోలీస్ కళాజాత




వేలేరు:డిసెంబర్ 02 సూర్య న్యూస్..గ్రామాల్లోని యువకులు గంజా యి డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాల బారిన పడవద్దని పోలీసు కళాజాత బృందం సోమవారం రాత్రి అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహిం చారు. వరంగల్ నగర పోలీస్ కమీ షనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వేలేరు ఎస్ ఐ ఎ. సురేష్ ఆధ్వర్యం లో జాగృతి పోలీస్ కళాబృందం మంగళవారం సాయంత్రం మండలం లోని వేముల పల్లి గ్రామం లో కొత్త చట్టాలను తెలియపరుస్తూ యువకులు గంజాయి డ్రగ్స్,గుట్క మత్తు పదార్థాల బారిన పడవద్దని,గంజాయి అమ్మిన సేవించిన, ఈ మొబైల్ నెంబర్ లకు 8712685128,8712584473 సమాచారమందించాలని చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు,డయల్100, సీసీటీవీ కెమెరాలు, తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలని, అలాగే మూడ నమ్మకాలపై మ్యాజిక్ షో తదితర సామాజిక అంశాలపై పాటల ద్వార వివరిస్తూ, మరియు సైబర్ క్రైమ్స్ నాటిక ద్వార ప్రదర్శన చేస్తు 1930 సైబర్ హెల్ప్ లైన్ నంబర్ గురించి అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమానికి వేలేర్ ఎస్ ఐ సురేష్,కానిస్టేబుల్ ఆఫీసర్స్ కళాబృందం ఇంచార్జి నాగమణి,సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, నారాయణ, హొం గాడ్స్ విక్రమ్ రాజు, చిరంజీవి,మరియు గ్రామ ప్రజలు 150 మంది పాల్గొన్నారు..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి గెలుపు వరిస్తుంది ఎవరి వైపు ఓటర్లు మొగ్గు చూపెడతారు









ధర్మసాగర్ డిసెంబర్ 2 (మేజర్ న్యూస్ ) రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ నెలలోగా స్థానిక సంస్థల ఎన్నికలను జరిపించడానికి సిద్ధం అవుతున్న తరుణంలో ఈ ఎన్నికలపై ప్రజలు వివిధ రకాలుగా చర్చించుకుంటున్నారు.ధర్మసాగర్ మండలం లో త్రిముఖ పోటీ ఉంటుందా బహుముఖ పోటీ ఉంటుందా అనే అంశాలపై చర్చించుకుంటున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తో పాటు పలువురు రెబల్ అభ్యర్థులు ఎన్నికల్లో తలపడనున్నారు. ధర్మసాగర్ మండలంలో మేజర్ గ్రామ పంచాయతీలైన ధర్మసాగర్, పెద్ద పెండ్యాల, నారాయణగిరి తదితర గ్రామంలో బహుముఖ పోటీ ఉంటుందని అంచనాలు వేస్తున్నారు. చిన్న గ్రామపంచాయతీలో ప్రధాన పార్టీలన్నీ ఈ దఫా బరిలో నిలువనున్నాయి. అధికార పక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలో స్థానిక సంస్థల ఎన్నికలపై గురిపెడుతుండగా ఆ పార్టీలో నాయకుల మధ్య సయోధ్య లేదనే అంశాలు తెరమీదకి వస్తున్నాయి. రాజకీయ పండితుడు గా పేరుగాంచిన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో పాటు ఇదే నియోజకవర్గంలో కడియం శ్రీహరి పై పోటీ చేసి ఓటమిపాలైన సింగపురం ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థులను దించే అవకాశం ఉందని అనుకుంటున్నారు. వీటితోపాటు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వర్గీయులు కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ఆలోచనతో పావులు కదుపుతున్నారు. వీరితోపాటు బిజెపి నేతలు సైతం స్థానిక సంస్థల్లో గెలుపొందడానికై ఉ విల్లూరుతున్నారు. ఒకప్పుడు కమలం పువ్వు పార్టీ వారికి అభ్యర్థులు కరుఉండేదని నేడు ఆ పార్టీలో సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి స్థానిక నాయకత్వం సమయతమవుతున్నారు. ప్రతి పార్టీకి రెబల్స్ బెడద ఉంటుందని వాదనలు నేడు నలుగురు కూడిన చోట వినబడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని వారి అభ్యర్థులను చిత్తు చేయడానికి అన్ని పార్టీలు సమాయత్తమవుతుండగా రాజకీయ దురంధరుడు, రాజకీయ కురువృద్ధుడు రాజకీయ పండితులు కడియం శ్రీహరికి ఈ దఫా స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారనున్నాయి. గతంలో తెలుగుదేశం పార్టీలో నమ్మకస్తులుగా ఉన్నవారు మాత్రమే నేడు కడియం శ్రీహరి వెంట ఉంటున్నారని అపవాదు ఉంది. కాగా మండల పార్టీ అధ్యక్షుడైన ఏకైక వ్యక్తి మాత్రమే కడియం శ్రీహరి పక్షాన నిలిచి టిక్కెట్ కోసం పాకులాడుతున్నట్లుగా అనుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపికలో కడియం శ్రీహరి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్వతంత్రం ఉంటే నిలబడ్డ అభ్యర్థులు గెలిచే అవకాశాలు ఉంటాయా అంటూ పలువురు అనుకుంటున్నారు . కాంగ్రెస్ పార్టీ బహు నాయకత్వంగా ఉంటుందని వారంతా ఏకమైతే తప్ప నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకో గలుగుతారని అనుకుంటున్నారు కాంగ్రెసే తర పార్టీలు ఏకమైనప్పటికీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కడియం శ్రీహరి కి పడ్డ ఓట్లన్నీ టిఆర్ఎస్ పార్టీవేయని అనుకుంటున్నప్పటికీ ఎమ్మెల్యేగా స్థానిక సంస్థల లో అభ్యర్థులను నిలిపి గెలిపించుకునే బాధ్యతను కడియం శ్రీహరి ఏ మేరకు బాధ్యతగా నిర్వర్తిస్తారని అనుకుంటున్నారు. ఇప్పటికీ మండలంలో కడియం శ్రీహరి వర్సెస్ డాక్టర్ రాజయ్యగా చిన్న అంశంపై తెరలేసింది. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు జిల్లాల్లో జరిగిన దీక్ష దివస్ అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. దీక్షా దివస్ ఊపుతోనే పార్టీ క్యాడర్ను అంతా ఏకం చేస్తూ ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించేందుకై పలువురు నేతలు తహతలాడుతున్నారు. దీంతోపాటు కుల సంఘాలు, యువజన సంఘాలు, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ఓట్లపై యువతీ యువకులకు అవగాహన కల్పించే దిశలో వారి వారి కార్యక్రమాలను చేపడుతున్నారు. అయితే ఎవరు ఎన్ని చేసినా గెలుపు మాదే అన్న ధీమాను ప్రతి పార్టీ వ్యక్తం చేయడంతో నిలబడా లనుకున్న అభ్యర్థులు అయోమయంలో పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఒక్కో గ్రామంలో ఇద్దరినినుండి నలుగురు అభ్యర్థుల చొప్పున బరిలో నిల్వ ఉండగా మిగతా పార్టీల సైతం పోటీ ఎక్కువగానే ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీకి ఇలాంటి మెజారిటీ ప్రజలు ఇస్తారో అన్న అంశాలపై నేటి నుండి చర్చల నడుస్తున్నాయి.

# గుడుంబా స్థావరాలపై పరకాల పోలీసుల పంజా!





## 20 లీటర్ల గుడుంబా 1200 లీటర్ల పానకం ధ్వంసం

## పరారైన గుడుంబా తయారీదారుడు రాజు

పరకాల రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్: పరకాల పురపాలక సంఘం రాజుపేట శివారులో చిన్నేరు కుంట దగ్గర చుట్టూ పరిసర చెట్ల పొదల ప్రాంతాల్లో గుడుంబా తయారు చేస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం ఉదయం ఎస్ఐ శివకృష్ణ .కానిస్టేబుల్స్ సుధాకర్. రాజ సమ్మయ్య. దేవేందర్. లతో కలిసి పంజా విసిరారు. సంఘటన స్థలానికి పోలీసులు బృందం చేరుకునేసరికి గుడుంబా తయారీదారుడు అల్లే రాజు పరకాల మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసులను చూసి పారిపోవడం జరిగింది. గుడుంబా తయారీ స్థలంలో 20 లీటర్ల గుడుంబా సుమారు 6000 చేసేది 1200 లీటర్ల బెల్లం పానకం లభించడం జరిగింది. ఇద్దరు పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని గుడుంబా తయారు దారుడు అల్లే రాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని సిఐ క్రాంతి కుమార్ తెలియజేశారు. చాకచౌక్యంగా ప్రభుత్వ నిషేధిత గుడుంబా స్థావరాన్ని పట్టుకున్న ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది సీఐ క్రాంతికుమార్ అభినందించారు. .

# గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధి పై కుడా కార్యాలయంలో సమీక్ష సమావేశం





**పాల్గొన్న ఎమ్మెల్యే, మేయర్,కుడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్**



హనుమకొండ, డిసెంబర్ 02, మేజర్ న్యూస్ సూర్య,గ్రేటర్ వరంగల్ మహా నగర అభివృద్ధిలో భాగంగా ఈ రోజు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సమావేశ మందిరంలో భద్రఖాళీ చెరువు పూడికతీత,రోడ్డు వేడెల్పు పార్కింగ్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, రెండు పడకల ఇళ్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర్ మేయర్ గుండు సుధారాణి , కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య , నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భద్రకాళి చెరువు పూడికతీత పనులలో వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలం నాటికి చెరువు నీటితో ఉండేలా పనులను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పూడికలో వస్తున్న మట్టి వ్యవసాయ అదారిత రైతులకు అందించేలా చూడాలని కోరారు.చెరువు పునరుద్దరణ పనులలో నిధుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. నగరంలో రవాణా పెరుగుతున్న దృష్ట్యా ప్రధానంగా 5 ప్రధాన రోడ్డులను విస్తరణ చేయాలనీ చర్చించారు అందులో భాగంగా సీపీఓ కార్యాలయం నుంచి ఎంజీఎం రోడ్డు,హనుమాన్ దేవాలయం నుండి అలంకార్ జంక్షన్ రోడ్డు,కాంగ్రెస్ భవన్ నుంచి కేయూసీ రోడ్డు,అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎన్జీవోస్ కాలనీ వరకు రోడ్డు,కాజీపేట జంక్షన్ నుంచి సోమిడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అందుకు అనుగుణమైన ప్రణాళికలు సిద్ధం చేయాలనీ సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద తోలుత ఎంజీఎం నుంచి పోలీస్ హెడ్ క్వార్టర్ వరకు గల రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించడానికి ప్రణాళికా రూపొందించాలని సూచించారు. నగర సమగ్రభివృద్ధి దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కి అనుగుణంగా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ అంతరాయలకు ప్రధానంగా మారిన చిరు వ్యాపారుల సముధా యాలను ఎకికృతం చేయాలనే ఉద్దేశ్యంతో రూ. 9.40కోట్లతో వెజ్ -నాన్ వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేసిన తరుణంలో ప్రధాన కు డళ్ళ వద్ద ఉన్న పండ్ల,పూల, కూరగాయల, మాంసం వ్యారులను సమికృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్లలో వ్యాపారం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకి ఆదేశాలు జారీ చేశారు.

**సంక్రాంతికి రెండు పడకల ఇల్లు...**

పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను సంక్రాంతి పండుగకు అందించేలా సమయత్తం కావాలని ఎమ్మెల్యే గారు అధికారులను ఆదేశించారు.అందుకుగాను నియోజకవర్గంలో ఉన్న 26 డివిజన్ లకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి నివేదికలు అందజేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్, ఇరిగేషన్, కుడా, ఆర్ అండ్ బిశాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**చేపలు పడడానికి విద్యుత్ షాక్ పెట్టి అతనే షాక్ బలైన అనిల్**

**శోకసముద్రంలో కుటుంబ సభ్యులు**

పరకాల రూరల్ డిసెంబర్ 2 మేజర్ న్యూస్: నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పెరగడ అనిల్ వయస్సు 30 తన ముగ్గురు స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని ఉన్న వాగు వద్ద విద్యుత్ షాక్ పెట్టి చేపలు పట్టాలని లక్ష్యంతో వాగు నీటి లో కరెంట్ షాక్ పెట్టడంతో అదే కరెంటు అనిల్ కు పెను ప్రమాదమై మృత్యువాత పడ్డాడు. అనిల్ మృతితో గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు శోభసముద్రంలో మునిగిపోయారు. అనిల్ మృతిపై పూర్తి వివరాలు పోలీసుల ద్వారా తెలియాల్సి ఉన్నాయి.